



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

ఆదివారం, 18 జనవరి 2025

పేజీలు 11




# విషంకక్కడం మానుకో..

పరిగి మేజర్ న్యూస్ : అప్పులు, పశు, జింక మాంసాల పేరుతో సొంత కార్యకర్తలనే కేసుల పెట్టి, వేధించిన చరిత్ర మీదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై విషం కక్కడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వానికి సహకరించాలని జగన్ కు, ఆయన పార్టీ నాయకులకు హితవు పలికారు. పరిగి మండలం పాత్రగానిపల్లి గ్రామం నుంచి బీచిగానిపల్లి గ్రామం వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీచిగానిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోనూ, నియోజక వర్గంలోనూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీచిగానిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద రూ.4 కోట్లతో 56 పనులు చేశామన్నారు. రూ.76 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. తాగునీటి కల్పనకు మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. రూ.2 కోట్లు వెచ్చించి బీసీ హాస్టల్ ను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేశామని, సంక్షేమంతో పాటు సంపద సృష్టిస్తున్నామని, ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు.

- జగన్ కు మంత్రి సవిత హితవు
- సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు
- ఓర్వలేకపోతున్న వైసీపీ బ్యాచ్
- సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది...
- ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత మండిపాటు
- కళ్యాణదుర్గం అభివృద్ధిపై చర్చకు వస్తా... డేట్ చెప్పు : మంత్రి సవిత
- బీచిగానిపల్లిలో రూ.80లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవిత శంకుస్థాపన

2లో



**సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది..**

అప్పులు, జింక, పశు మాంసాల పేరుతో సొంత కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించిన చరిత్ర నీదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఫైరయ్యారు. అయిదేళ్లలో కళ్యాణదుర్గంలో చేసిన అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, డేట్ చెప్పు వస్తానని మంత్రి సవిత సవాల్ విసిరారు. 18 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలోనూ, బీచగానిపల్లిలో

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామి వారి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వాహణాధికారి సి. ఎస్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహ స్వామి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం లక్ష్మీ నరసింహ స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావు, సాయి శ్రీనివాస్, రామకృష్ణ, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దు

- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేద్దాం
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల స్పష్టీకరణ
- అనంతపురంలో వైసీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో పార్టీ నేతల పిలుపు
- ఫిబ్రవరి 15లోగా గ్రామ, సచివాలయ స్థాయిలో కమిటీల నియామకం

2లో



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకోసం క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలన్నారు. శనివారం నగరంలోని ఎ--7 కన్వెన్షన్ హాల్‌లో వైసీపీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ సమన్వయకర్త, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ టాస్క్ ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,

పెద్దారెడ్డి

# నోరు జాగ్రత్త..!

- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే మూల్యం తప్పదు...
- 23న నీ సంగతి ఏమిటో తేలిపోతుంది...
- ఘాటు వ్యాఖ్యలు చేసిన కౌన్సిలర్ మల్లికార్జున, కౌన్సిల్ సభ్యులు

తాడిపత్రి, మేజర్ న్యూస్: కేతిరెడ్డి పెద్దారెడ్డి నోరు జాగ్రత్త.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే మూల్యం తప్పదని.. 23న నీ సంగతి ఏమిటో తేలిపోతుందని తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున, ఇతర కౌన్సిల్ సభ్యులు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. శనివారం స్థానిక జేసీ నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. పెద్ద రెడ్డి ఏదో పెద్ద పెద్ద సినిమా డైలాగులు చెప్తున్నావ్ కొండారెడ్డి బురుజు అని సప్తగిరి సర్కిల్ అని అంటున్నావ్. ఈనెల 23వ తేదీ మీ నాయన విగ్రహానికి పూలమాలవేసి తాడిపత్రి భగత్ సింగ్ నగర్ లోని పెద్దారెడ్డి బురుజు వద్దకే వస్తున్నాం. నీ మంది మార్బలం నీ కొడుకులు నీ అన్న కొడుకులు ఎవరెవరు వస్తారో అందరినీ పిలిపించుకో. రోజు కారుకూతలు కూస్తున్నావు 23వ తేదీ నీ సంగతి తెలుస్తామన్నారు. కలెక్టర్ ఆఫీస్ లో 2 అర్జీలు ఇచ్చాను వాటి మీద చర్యలు లేవు అంటున్నావు. మీరు ఇచ్చిన మరుసటి రోజే మేము

2లో



# విషంకక్కడం మానుకో..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేపట్టిన అభివృద్ధిపైనా చర్చకు రెడీ అని స్పష్టంచేశారు. వలస పక్షుల మాటలను పెనుకొండ నియోజక వర్గ ప్రజలు పట్టించుకోరన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో బీచిగానిపల్లి వాసులు పాల్గొన్నారు.

**విషం కక్కడం మానుకో...**

జగన్ అయిదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే చేసి చూపించామని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్త నాయకత్వంలో రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్, ఆయన పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. రప్పా..రప్పా... అంటూ అధికారులను, కాంట్రాక్టర్లను, పెట్టుబడిదారులను కూడా బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరన్నారు. వారు ఎంతరెచ్చగొట్టినా, కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ పద్దతి మార్చుకోవాలని, కూటమి ప్రభుత్వం విషం కక్కడం మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవతి హితవు పలికారు.

## ఎంపీడీఓ విస్తృత పర్యటన



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** సచివాలయ సిబ్బంది ప్రభుత్వ నియమాలు మేరకు సమయ పాలనపాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పి. కొత్తపల్లి, నల్లచెరువు సచివాలయాలు తనిఖీ చేశారు. హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఈకెవైసి, కౌసల్యమ్ ఇంటింటా సర్వే, వాట్సాప్ గవర్నర్స్ తదితర సర్వే ని పూర్తి చేయాలని రెండు పూటలా బయో మెట్రిక్ నమోదువేయాలని తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి అశోక్ రెడ్డి, మహిళా పోలీస్ నాగమణిరెడ్డి, తదితర సచివాలయ సిబ్బందిలున్నారు.

## భార్య, భర్తల మధ్య గొడవలతో
# ఆత్మహత్య చేసుకున్న వడ్డే రేణుక



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుద్దేళ్ల గ్రామానికి చెందిన వడ్డే రేణుక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ఇలా... అనంతపురం జిల్లాలోని కూలి పనుల కోసం వెళ్లాలని భార్యాభర్తల మధ్యలో గత మూడు రోజుల నుండి గొడవలు రావడంతో మనస్థాపానికి గురై వివాహిత యువతి వడ్డే రేణుక ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మరణించినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. భర్త రాము, మృతురాలు వడ్డే రేణుకకు మధ్య చిన్న గొడవలతో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్ తో మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రామ సుబ్బారెడ్డి(52) అనే రైతు శనివారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల వివరాలు మేరకు తన పొలంలో స్టాటర్ బాక్సులు ఫ్యూజ్ మార్చేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విద్యుత్ షాక్ గురై రైతు మృతి చెందినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి రెడ్డి తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను
# ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయ, గ్రామ స్థాయి కమిటీల నియామకంపై వారు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేయాలని చూస్తున్నారన్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకున్న కార్యకర్తలను కాపాడుకునేందుకు తమ జీవితాలను పణంగా పెడతామని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగిస్తామని, తమ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసిన పోలీసులను చట్టపరంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్‌సీపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా గ్రామ, సచివాలయ స్థాయి కమిటీల నియామకం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులు, పార్టీ కోసం పనిచేసే వారిని కమిటీల్లో తీసుకోనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలైనా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని



తెలిపారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, తమ పార్టీ కార్యకర్తలు ఎవరూ భయపడే పరిస్థితి లేదన్నారు. తమకు అధికారం ముఖ్యం కాదని, ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. సమావేశం అనంతరం పార్టీ సంస్థాగత నిర్మాణంపై వజ్ర భాస్కర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, వైసీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దారెడ్డి
# నోరు జాగ్రత్త..



▸▸ మొదటి పేజీ తరువాయి

చెప్పాము నిరూపించమని మా కౌన్సిల్ సభ్యులు మీ తండ్రి విగ్రహం వద్ద నిరసన చేసిన ఈరోజుకి కూడా మీ నుంచి ఎటువంటి స్పందన లేదు.

మీరు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మా జెసి ప్రభాకర్ రెడ్డి, మా కౌన్సిల్ కలెక్టర్ కి అనేక ఫిర్యాదులు ఇచ్చినా.. అధికారులు స్పందించిన పాపాన పోలేదు. పెద్దపప్పూరు లో వేల టిప్పర్ లతో ఇసుకను నువ్వు అక్రమంగా తరలించావు. ఇసుక అక్రమ రవాణా మీద జెసి ప్రభాకర్ రెడ్డి హై కోర్ట్ కి వెళ్ళడం జరిగింది. అయినా కూడా ఇసుక అక్రమ రవాణా నువ్వు ఆపలేదు. జెసి ప్రభాకర్ రెడ్డి, కాంటెంప్ట్ ఆఫ్ ద కోర్ట్ కి వెళ్లగా ఆ కేసు ఇప్పటికి నడుస్తోంది. ఇసుక అక్రమ రవాణా గురించి జెసి ప్రభాకర్ రెడ్డి పెద్దపప్పూరు లో నిరసన కూర్చుంటే ప్రభాకర్ రెడ్డి మీద అనుచరుల మీద ఎస్సీ, ఎస్టీ, కేసు పెట్టించలేదా..

● ఇదే విధంగా నీ తోడల్లుడు అంబటి రాఘవరెడ్డి యల్లనూరు రోడ్డు లో ఓపెన్ డ్రైనేజిని అండర్ డ్రైనేజి లో కలుపుతుండగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినా పోలీసులను అడ్డుపెట్టుకుని పనులు చేయించారు. దాని మీద కూడా కాంటెంప్ట్ ఆఫ్ ద కోర్ట్ కేసు నడుస్తోంది. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడిన ఆరు రోజుల తర్వాత నీకు ఎవరో బాగా పంపు కొడితే ఇప్పుడు వణుకుతూ మాట్లాడుతున్నావ్. మీరా మా పౌరుషాల గురించి మాట్లాడేదని దుయ్యబట్టారు. మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పోలీసుల తో జెసి ప్రభాకర్ రెడ్డి మీద, జెసి అస్మిత్ రెడ్డి మీద అనేక అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపలేదా.. దేవర్లకు జాతర్లకు పోనివ్వకుండా పోలీస్ వారితో అడ్డుకున్నావు కానీ మేము పోరాడి, నెట్టుకుంటూ వెళ్ళాము తప్ప మీలా హై కోర్టులు సుప్రీం కోర్టులకు వెళ్ళి మొరపెట్టుకోలేదు కదా అన్నారు.

● మీ సొంత అన్న సూర్య ప్రతాపరెడ్డి ఫ్యాక్షన్ హత్యకు గురి ఐతే నువ్వు, నీ అన్న కొడుకు కోర్ట్ కి వెళ్ళి సాక్ష్యం కూడా చెప్పలేదు. మీరా పౌరుషాల గురించి చెప్పేదన్నారు.

● 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో తాడిపత్రి పట్టణాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా జెసి కుటుంబం తీర్చిదిద్దితే ఐదు సంవత్సరాలలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థను సర్వనాశనం చేసి పట్టణంలో డ్రైనేజ్ కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అభివృద్ధి భ్రష్టు పట్టించారు.

జెసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి ప్రజల సంతోషం కోసం నూతన సంవత్సర వేడుకలు జరిపితే దాని గురించి కూడా నువ్వు కామెంట్ చేశావు ఆఖరికి నీ వైయస్సార్సీపి కార్యకర్తలు అంటున్నారు ఐదు సంవత్సరాల్లో ఇటువంటి కార్యక్రమం ఒక్కటి కూడా నువ్వు చేయలేదు ఒక కార్యకర్త కి నాయకుడికి అన్నం పెట్టిన పాపన కూడా పోలేదని చెప్పి నీ కార్యకర్తలే వాపోతున్నారు.

ఇక నీ కొడుకుల గురించి మాట్లాడుతున్నావ్. అసలు నీ కొడుకులు తాడిపత్రిలోకి ఎప్పుడు వచ్చారు. పోలీసులు ఎప్పుడు అడ్డుకున్నారు. మేము ఎన్నో సార్లు ప్రెస్ మీట్ పెట్టి నీ కొడుకులను రమ్మని చెప్పినా ఇంతవరకు వస్తారు అని చెప్పిన పాపాన పోలేదు. ఆఖరికి మీ వైఎస్ఆర్సిపి కార్యకర్తల కు కూడా భరోసా ఇవ్వలేక పోతున్నావ్.

● మీ చిన్న కొడుకు ఉదయాన్నే 9 గంటలకే ఫుల్ బాటిల్ మందు తెరచి కూర్చొని తాగుతూ ఊగుతున్నాడు!! కాబట్టి ఇంక తాడిపత్రి కి ఏమొస్తాడు.. రాడు! అధికారం ఉన్నప్పుడు మీ ఇద్దరి కొడుకులు ఆంబోతుల్లా ఊరి మీద పడి కనిపించిన ప్రతి ఒక్కడిని కొట్టుకుంటూ పోయినారు. ఇప్పుడు మీకు ఇద్దరు. కొడుకులు ఊరిలోకి వస్తే ఎక్కడ బడిత పూజ జరుగుతుందో అది భయపడి ఊరిలోకి రాకుండా ఉన్నారు.

● ఇక మట్కా గుట్కా లో అసలైన వారిని పట్టుకొని రాలేదు అని పోలీస్ వారిని అంటున్నావ్ అసలైన వారు అంటే నీ అనుచరులు జావిద్ ఖాద్రి, బాబాలను అరెస్ట్ చేసి తీసుకొని రావాలనా.. తీసుకొని రాలేదు అనే పోలీసుల వైఫల్యమా..? ఇదే మీ ముఖ్యమైన అనుచరుడు జావిద్ ఖాద్రి బెట్టింగ్ కేసులలో పీడీ యాక్ట్ కూడా పోయి వచ్చాడు. పలు సందర్భాలలో అరెస్టయి తాడిపత్రి సబ్ జైల్లో ఉన్నప్పుడు నీ పెద్దకొడుకు హర్ష వర్ధన్ రెడ్డి జైలుకెళ్లి మరి పరామర్శించాడు. మీ కుటుంబానికి బెట్టింగ్ కి ఉన్న సంబంధం గురించి ఆ నాడే నీ కార్యకర్తలే కోడై కూసారు. మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తాడిపత్రి సబ్ డివిజన్ పోలీస్ అధికారుల మంచితనం కారణంగా నువ్వు ఇంకా ఇంత స్వేచ్చగా మాట్లాడుతున్నావు. అదే మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పోలీస్ అధికారులు వత్తాసు పలికి ఉన్నట్లు ఇప్పుడు పలికి ఉండి ఉంటే ఈ 5 సంవత్సరాలు తాడిపత్రి లో అడుగు కూడా పెట్టలేకపోయేవాడివని అన్నారు. ఇకపై పద్ధతి మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.



### రెచ్చగొట్టే వ్యాఖ్యలతో.. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి..

**చర్యలు తీసుకోవాలని పోలీసులకు కౌన్సిల్ సభ్యుల వినతి..**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చి.. అరాచకాలు మాత్రమే జరగాలని ఆశించే వైసిపి ఆగడాలు తాడపత్రిలో సాగనివ్వం. ఎంత ప్రశాంతంగా ఉండాలనుకున్నా.. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సెంటర్ అయినా రెడీ రా చూసుకుందామని.. పెద్ద రెడ్డి చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకొని, తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# కంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏడిఏ ఎస్ సత్యనారాయణ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని రైతులు తాము పండించిన కంది పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ ఎస్. సత్యనారాయణ తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ ఏపీ మార్కెట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంది కొనుగోలు కేంద్రాన్ని ఏడిఏ ఎస్. సత్యనారాయణ శనివారం పరిశీలించారు . రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన కందిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు రూ.8000వేలకు తమ పంటను అమ్మి రైతులు మరింత ఆదాయాన్ని పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కంది నాణ్యత ప్రమాణాలు పరిశీలించి 12 శాతం తేమ ఉన్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు ఉరవకొండ సబ్



డివిజన్ పరిధిలోని ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్లు, గుంతకల్లు మండలాల్లో 591మంది రైతులు 2759 ఎకరాల్లో తమ పంటను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 701 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ సిబ్బంది, టెక్నికల్ ఏఈఓ భరత్ రాజ్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు**
**ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** అన్ని రకాల ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాల బారిన పడకుండా దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణలతో ముందుకు సాగుతున్నట్లు ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ భ్రమరాంబ దేవి ఆదేశాల మేరకు, జిల్లా మలేరియా అధికారి ఓబులు సూచనలతో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ శనివారం ప్రభుత్వ వసతి గృహాల్లో మందుల పిచికారికి విస్తృత చర్యలు చేపట్టారు. ఆరోగ్య విస్తరణ అధికారి మాట్లాడుతూ వసతి గృహాల్లో దోమల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ బాలురు, బాలికల వర్శిత గృహం, ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల వసతి గృహాల్లో పరిశుభ్రతను పరిశీలించారు. వసతి గృహాల్లోని ప్రతి చోట దోమల నివారణకు మలాథియన్ 25 శాతం దోమల మందు



పిచికారి చేయించారు. దోమలు దరిచేరకుండా, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలని వసతి గృహ సంక్షేమ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్లు సంపత్ కుమార్, నాగరాజు, భారత సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత, ప్రభుత్వ బీసీ బాలుర వశుత గృహం ట్యూటర్ ఎంపీ. మల్లికార్జున, వాచ్ మెన్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

**ఉరవకొండ డివిజన్ మలేరియా**
**సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి**

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సెలవులను దృష్టిలో ఉంచుకొని డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యావరణ చేపట్టినట్లు ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. విడపనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వసతి గృహాల్లో చేపట్టిన పరిశుభ్రత చర్యలు శనివారం కొనసాగాయి. జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ వసతి గృహంలో దోమల నియంత్రణకు మందులు పిచికారి చర్యలు చేపట్టారు. దోమల నియంత్రణకు ప్రభుత్వ వసతి గృహాల్లో మలాథియన్ డబ్బ్యూ టి పి 25 శాతం క్రిమిసంహారిక ముందును



స్ప్రే చేయించారు. వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులు దోమల వ్యాప్తి లతో ఎలాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుష్ప, సూపర్వైజర్ కంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నూర్ మహమ్మద్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శశికళ, వార్డెన్ నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము. అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ భూమి పూజలో

# పాల్గొన్న కంబదూరు బలిజ సోదరులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** పేరూరులో శనవారం జరిగిన కృష్ణదేవరాయల విగ్రహభూమి పూజ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపిన కంబదూరు బలిజ సోదరులు నీలి హనుమంతరాయుడు, మాచపల్లి నారాయణస్వామి, పర్లచేడు గంగాధర, గండకోట జగ్గు, యాత్రాయప్పగారినాగార్జున, కొత్తూరు నగేష్, పసుపులేటి సునీల్ కుమార్, కోనరంగప్పగారి ప్రసన్న, బజ్జప్పగారి భీమసేన తదితరులు పాల్గొన్నారు. వారిని పేరూరు గ్రామ బలిజ పెద్దలు మా ఆహ్వానం మేరకు వచ్చిన కంబదూరు బలిజ సోదరుల పెద్దలకు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో

## మాస శివరాత్రి పూజలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవా లయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్ర మాలు నిర్వహించడంలో భాగంగా శనివారం మాస శివరాత్రి సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహిం చారు. మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కుడదయం నుంచి అభిషేకలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజా లు నిర్వహించి అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తులకు దేవాలయం వారు అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహించారు.



## గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

**బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్**



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న రోడ్లను శుభ్రముగా ఉంచుకోవాలని బొమ్మనహాల్ ఎంపీడీవో విజయ భాస్కర్ గ్రామస్థులకు తెలియజేశారు. కాలనీలో ఉన్న రోడ్లలో మురికి నీరు రాకుండా చూసుకోవాలన్నారు. రోడ్ల కు వదులుతున్న మురికి నీరు గ్రామస్తులకు నోటీసులు కూడా జారీ చేశారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రముగా ఉంచుకోవాలన్నారు. దోమలు ప్రబలకుండా ఉండాలంటే పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. అలాగే శిథిల వ్యవస్థలో ఉన్న త్రాగునీరు ట్యాంకును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు దుర్మరణం

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలంలోని రామాంజనేయ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్ ఐరన్ పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో నరసింహులు అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. డి హీరేహాళ్ గ్రామానికి చెందిన నరసింహులు(35) శుక్రవారం రాత్రి ఫ్యాక్టరీలో విధులకు హాజరయ్యారు. శనివారం ఉదయం రన్నింగ్ లో ఉన్న కన్వేయర్, బెల్ట్ తెగి అతనికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే బొమ్మనహాళ్ ఎస్ఐ నబి రసూల్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి అధ్యక్షుడిని

## సన్మానించిన అధికార ప్రతినిధి

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం సమావేశానికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీ అధికార ప్రతినిధి ఆనంద్ శనివారం హాజరయ్యారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజును శనివారం ఘనంగా సన్మానించారు. పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పార్టీ అధ్యక్షుడు కావడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.



## పాలపాటి దిన్నెలో ప్రత్యేక పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నెశ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఆలయశుద్ధి, అభిషేకాలు, అర్చనలు, ధూపదీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసిస్వామివారిని దర్శించుకుని మొక్కు బడులు చెల్లించారు. విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## క్రికెట్ టోర్నీవిజేత జట్టుకు రూ.50 వేల బహుమతి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని పెదబల్లి గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ముసల్ రెడ్డి, హరీష్ రెడ్డి నిర్వహించారు. మండల పరిధిలోని పెదబల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శనివారం హరీష్ రెడ్డి ఆహ్వానం వరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి హాజరయ్యారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ పెదబల్లి గ్రామంలో రమేష్ రెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడంపై హరీష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం గ్రామీణ ప్రాంతాల నుండి వివిధ ప్రతిభావంతులను వెలికి తీయడం చాలా సంతోషం అని తెలియజేశారు. టోర్నమెంట్ విజేతకు రూ.50 వేలు నగదుతోపాటు బహుమతులు అందజేశారు. రెండవ బహుమతి కొత్తపల్లి పంచాయతీ టీంకు రూ.30 వేలు నగదుతో పాటు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి మక్బూల్ అహ్మద్, హరీష్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎస్సై ఎస్ కె వలి బాష





**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 17:** మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం అధ్యక్షుడు ఉదుగూరు యనమల శివకుమార్ మరియు దళిత నాయకులు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్కె హెూలీ భాషకు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై చేతుల మీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని పేద పీడిత దళిత కేసులు వస్తూ ఉంటాయి అందులో భాగంగా పేదలకు తగిన సేవా సహకారాలు అందించాలని వారిని దళిత నాయకులు విన్నవించారు. అలానే ఎస్సై ఎస్ కె వలి భాష మాట్లాడుతూ ఇదివరకే ఎన్నో దళిత వాడల్లో నేను చేసిన విధి నిర్వహణ లో కులమత భేదాలు లేకుండా అందరూ సామరస్యంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా మండలంలో దళిత వాడల్లో ప్రత్యేకంగా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించి వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉండి విధులు నిర్వహించడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్మృతి వనం గౌరవాధ్యక్షులు ఏ నారాయణప్ప, మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, మాజీ స్ఫూర్తి వనం అధ్యక్షుడు మూర్తి, జెకె నరసింహమూర్తి, ప్రత్యేక అతిథులు తెదేపా క్లస్టర్ కో కన్వీనర్ హేమావతి కృష్ణమూర్తి, ఆటో తిప్పయ్య, దేవరాజు, సురేష్, రాజేష్, హలుకూరు రఘువీర్, మారన్న తదితరులు పాల్గొన్నారు.

### గుంతకల్లు రైల్వే విద్యుత్ లోకో షెడ్‌కు

# ఉజ్వల భవిష్యత్తు..

**-తొలి 3జీ విద్యుత్ లోకో మోటివ్ ఇంజన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్తలు..**



**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** గుంతకల్లు రైల్వే విద్యుత్ లోకో షెడ్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని వక్తలు అన్నారు. స్థానిక రైల్వే విద్యుత్ లోకో షెడ్ లో శనివారం తొలి 3 ఫేస్ విద్యుత్ లోకోమోటివ్ ఇంజన్ ను పూజలు నిర్వహించి డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ లు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక రైల్వే విద్యుత్ లోకో షెడ్ లోఅబశ్రీశ్రీ శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ..భవిష్యత్తులో సరుకు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారణాసిలోని విద్యుత్ లోకో మోటివ్ వర్క్స్ (ఇ ఎల్ డబ్ల్యూఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ) అత్యాధునిక టెక్నాలజీతో తాజాగా రూపొందించిన యాభై 3-ఫేస్ విద్యుత్ లోకోమోటివ్ ఇంజన్ లను పైఅధికారులు గుంతకల్లు షెడ్డు కు కేటాయించారని, తొలిదశలో 10 ఇంజన్ లు వచ్చాయని, రాబోయే రోజుల్లో మిగిలిన 40 ఇంజన్లు కూడా రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం షెడ్ లో 190 విద్యుత్ లోకో మోటివ్ ఇంజన్ లు,మరో 22 డీజల్ ఇంజన్లను, డెమో రైలు సర్వీసుల మరమ్మతులను, విద్యుత్ రైలుమార్గం మరమ్మతుల నిర్వహణకు వినియోగించే టవర్ కార్, ఎస్ పి ఎంఆర్ వి, తనిఖల నిర్వహణ నిమిత్తం వినియోగించే స్పిక్ రైళ్ళను దాదాపు 450 మంది కార్మికులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు.రానున్న రోజుల్లో గుంతకల్లు విద్యుత్ లోకో షెడ్ 250 లోకో మోటివ్ లను నిర్వహించనున్నట్లు వక్తలు అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు సి.వీరయ్య, సుదర్శన్ రెడ్డి, ఆర్.నాగేశ్వర్ రావులతో పాటు పలువురు అధికారులు, సీనియర్ సబార్డినెట్లు, కార్మిక సంఘాలు ప్రతినిధులు, అధికసంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆరా ఇగ్నైట్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భావం





**ఆరా ఇగ్నైట్స్ సేవా ట్రస్ట్ లోగోను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జగదీష్**

**అభాగ్యులను ఆదుకోవడమే మా లక్ష్యం?**

**నిరుపేదల పక్షాన ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ - ట్రస్ట్ చైర్మన్ లోకేష్**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు, అభాగ్యులకు, సామాజిక సేవా కార్యక్రమాలు, పేద పిల్లలకు విద్య వైద్యం అందించడమే ముఖ్య ఉద్దేశంతో నూతన ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ ను జిల్లా ఎస్పీ జగదీష్ చేతులు మీదుగా సేవా ట్రస్ట్ లోగోను ప్రారంభించామని ట్రస్ట్ చైర్మన్ లోకేష్ పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా లోగోను ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో కలిసి లోగోను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతోమంది అభాగ్యులను ఆదుకోవాలని, యువత దృఢ సంకల్పంతో సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల సేవకు ముందుండాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆశించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ లోకేష్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఎన్నో సేవా కార్యక్రమాలు గతంలో చేపట్టామని, సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేదలకు విద్య, వైద్యం, అత్యంత సామాజిక సేవలకు ముందుండాలని ఆరా ఇగ్నైట్స్ ట్రస్ట్ ను ప్రారంభించమన్నారు. అభాగ్యులకు, నిరుపేదలకు, అండగా ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సామాజిక సేవకు ముందుంటారని ట్రస్ట్ చైర్మన్ లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గంగిరెడ్డి, కో చైర్మన్ డాక్టర్ రాజేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి చరణ్, మదనపు కార్యదర్శి సాయిరాం, కోశాధికారి రాఘవేంద్ర గుప్తా, లీగల్ అడ్వైజర్ బసవరాజు, గౌరవ సలహాదారులు బోయ బాపూజీ, సాంకేతిక నిపుణులు రామాంజనేయులు, ఉమా రెడ్డి, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, నాగరాజు, రాజేష్, శ్రీనాథ్ చౌదరి, నరహరి, రమేష్, గౌరీ శంకర్, రవికుమార్, మంజునాథులను నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్ట్ చైర్మన్ లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే దగ్గుపాటిపై దుష్ప్రచారానికి

# అడ్డుకట్ట వేయాలి!!

**డీఎస్పీకి నగర టీడీపీ నాయకుల ఫిర్యాదు!**

**మీ వద్ద ఆధారాలు ఉంటే తీసుకురండి పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం.. డిఎస్పి శ్రీనివాసులు వెల్లడి!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్పై గత కొంతకాలంగా జరుగుతున్న దుష్ప్రచారంపై నగర టీడీపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను ఉద్దేశపూర్వకంగా కించపరుస్తూ సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సాయంత్రం డీఎస్పీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నగరానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా దానిని ఎమ్మెల్యేకు ఆపాదిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఈ విధమైన ప్రచారం వల్ల ప్రజల్లో లేని భయాన్ని సృష్టిస్తూ అయోమయం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తప్పుడు ప్రచారాల కారణంగా నగరంలో అనవసర అలజడి నెలకొంటోందని, శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు ఇలాంటి దుష్ప్రచారాలపై చర్యలు తీసుకోకపోవడంతో సంబంధిత వ్యక్తులు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాజకీయ వైషమ్యాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని విజ్ఞప్తి చేశారు. దీనిపై, నేటి తెలుగు దినపత్రిక సూర్య వివరణ కోరిగా,స్పందించిన డీఎస్పీ శ్రీనివాసరావూ ఫిర్యాదు అందిన మాట వాస్తవమేనని తెలిపారు. దుష్ప్రచారానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాలని ఫిర్యాదుదారులకు సూచించినట్లు చెప్పారు. ఆధారాల పరిశీలన అనంతరం సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఇవన్నీ కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్రలేనని, నిజాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలో మల్లాపురం మల్లాపురం గ్రామ సమీపంలో కొండలో కొలువైన నరసింహ స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి గంగాభిషేకం తైలాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే మంగళహారతులు అందించారు తదనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండే మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతం బళ్ళారి నుండి భక్తాదులో పెద్ద ఎత్తున హాజరైనారు

## డిఏ బకాయిల చెల్లింపులో వ్యత్యాసాలు, సాంకేతిక కారణాలతో ఉద్యోగులకు అందని బకాయిలు

– ఏపీటీఎఫ్ 1938





**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన కరువుభత్యం బకాయిల చెల్లింపులో సాంకేతిక కారణాల వలన అసమానతలు నెలకొన్నాయని, అందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బడా హరిప్రసాద్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుందర్ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2018 సంవత్సరం నుండి 2019 సంబంధించిన డిఏ బకాయిలు పూర్తిగా చెల్లించగా, అదే అర్హత ఉన్న మరి కొంతమందికి ముఖ్యం గా సిపిఎస్ ఉద్యోగుల కు కేవలం ఒక విడత రెండు విడతలు మాత్రమే అందాయని, కొంతమందికి ఒక విడత కూడా బకాయిలు అందలేదన్నారు. సబ్మిట్ చేసిన బిల్లులను 2022 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ లో ఖజానా శాఖలో బిల్లుల రిజెక్షన్, ముఖ్యంగా సిఎఫ్ఎంఎస్ పోర్టల్ లో రిజెక్ట్ అయిన బిల్లులను మళ్లీ సబ్మిట్ చేసే అవకాశం లేకపోవడం, బిల్లు సబ్మిషన్ కు తక్కువ సమయం ఇవ్వడం వలన కొంతమంది విద్యాశాఖ, ఇతర శాఖల డిడివోలు బిల్లు లు సబ్మిట్ చేయలేక పోవడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని, ఒకే విడతలో రావాల్సిన డిఏ బకాయిలుకొంతమందికి జమ అయి, మరికొంతమందికి సాంకేతిక కారణాలతో నిలిచిపోవడం తీవ్రమైన అన్యాయం నాయకులు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, సిఎఫ్ఎం ఎస్ లో డిఏ బిల్లులు రీ సబ్మిషన్ ఆప్షన్ ను అందుబాటులోకి తేవాలని, అర్హులైన ప్రతి ఉద్యోగి ఉపాధ్యా యునికి డిఏ బకాయిలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## లడ్డు వేలం పాట



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జోగన్న పేట పంచాయతీ బొమ్మి రెడ్డిపల్లిలో మూడురోజులు పాటు సంక్రాంతి సంబరాలు ఎంతో ఉత్సాహంగా గ్రామస్తులు కలిసిమెలిసి నిర్వహించుకున్నారు. మొదట రోజు బోగి మంటలు, రెండవరోజు మకరసంక్రాతి రోజున ప్రత్యేక పూజలు, ఆటలు, పాటలు, కనుమ రోజున పులిపార్వేట, లడ్డు వేలం నిర్వహించారు. రూ.50వేలకు వెంకటరమణ రెడ్డి, అల్లుడు కరుణాకర్ రెడ్డి వేలంలో దక్కించుకున్నారు. ఆయనను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి

– వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, నిర్లక్ష్యం చేస్తే జరిమాన తప్పదని రూరల్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. తాడిపత్రి రూరల్ పరిధిలోని నంద్యాల రోడ్డు, సజ్జలదిన్నె క్రాస్ వద్ద సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించినట్లు సీఐ తెలిపారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు 8 మంది కి ఒక్కొక్కరికి రూ. 1035 ప్రకారం జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే రోడ్డు భద్రత సూచనల కోసం కరపత్రాలు పంపిణీ చేశారు.

## నూతన శోభను సంతరించుకుంటున్న

# వేమన ఆలయం

– వేమన జయంతి వేడుకలకు వేగవంతంగా ఏర్పాట్లు





**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి వద్దఉన్న ప్రజాకవి యోగివేమన సమాధి వద్ద వేమన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలోజయంతి వేడుకలకు ఏర్పాట్లను అధికారులు వేగవంతంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి యోగివేమన జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిస రాలను పూర్తిస్థాయిలో శుభ్రంచేసి, జయంతి వేడుకలకు వచ్చు వాహనాల కొరకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు, ప్రజలకు భోజన సదుపాయం, కనీస వసతుల ఏర్పాటు కొరకు అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రజాకవి యోగివేమన ఆలయం పరిసర ప్రాంతాలు ప్రత్యేక శోభను సంతరించుకొని, జయంతి వేడుకలకు ముస్తాబవుతున్న ఆలయం స్థానికులను ఆకట్టుకుంటున్నాయి. పెద్దఎత్తున అధికారులు కటారుపల్లి పరిసర ప్రాంతాలకు చేరుకొని, జయంతి వేడుకలలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓలు రామకృష్ణ, పోలప్ప, డిప్యూటీ ఎంపీడీఓలు సునీతమ్మ,పద్మనాభ రెడ్డి, ఎంపీపీ గజ్జల సోమ శేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నరసింహులు (చిన్నోడు), దాసిరెడ్డి, డీలర్ కేశవరెడ్డి, హేమంత్ రెడ్డి,ఐటీడీపీ కోకన్వీనర్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది కృష్ణప్ప, అమీనుల్లా, వెంకటరమణ,రాజేంద్ర బాబు, మల్లికార్జున్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది హరిప్రసాద్, శివమూర్తి, ఆర్డబ్ల్యుఎస్ జెఈ కిరణ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సమస్యలపై సర్వసభ్య సమావేశంలో విస్తృత చర్చ




**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ వైవి కౌసల్య అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమశాఖలకు సంబంధించిన నివేదికలను వివరించారు.విద్యాశాఖపై నివేదిక వివరిస్తుండగా మండలంలో మూతపడ్డ పాఠశాలలను పునః ప్రారంభించాలన్న ప్రజాప్రతినిధుల డిమాండ్‌పై స్పందించారు. ఈ అంశాన్ని ఇప్పటికే జిల్లాస్థాయి అధికారులకు నివేదించినట్లు, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేగానివారిపల్లి, ఎంసీతండా ప్రభుత్వ పాఠశాలల భవనాలు అన్యాక్రాంతమవుతున్న విషయమై తహసీల్దార్‌కు నివేదిక పంపినట్లు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం నూరు రోజుల యాక్షన్ ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా అమలుచేస్తున్నామని, పర్యవేక్షణకొనసాగుతోందని తెలిపారు. పాఠశాలలేని గ్రామాల సమాచారం అందిస్తే కొత్త పాఠశాలల ఏర్పాటుకు ఉన్నతాధికారులకుప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు చోటుచేసుకున్నాయని, నూరురోజుల పని దినాలను పెంచడంతోపాటు యువతకు నిరుద్యోగ భృతి కల్పించే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. చెరువులు, కాలువలు, ఇంకుడు గుంతలు, ఫారమ్ పండ్లు వంటి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన ఫిర్యాదులను రెండు వారాల్లో పరిష్కరిస్తున్నామని తెలిపారు. భూరీ-సర్వే పనులుపునఃప్రారంభించి పూర్తి స్థాయిలో చేపడుతున్నట్లు రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు. ఆరోగ్యశాఖలో కిశోర బాలికల ఆరోగ్య సమస్యల నివారణకు గ్రామాల్లో టీకా సదుపాయం అందుబాటులో ఉంద న్నారు. రైతులు చర్మ వ్యాధుల బారిన పడకుండా అవస రమైన జాగ్రత్తలపై అవగాహనకల్పిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడంతోపాటు గర్భిణులు,బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా 13 కొత్త అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపామన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవోరామకుమార్, డిప్యూటీ తహసీల్దార్ మల్లి కార్జునరావు, ఏవో భారతి, ఏపీఎం జయంతి, ఏపీవో మరియమ్మ, ఎంఈఓలు కళ్యాణి, లలితమ్మ, హెల్త్ సూపర్వైజర్ సూర్య నారాయణ రెడ్డి ఎంపి టీసీలు, సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సూర్య డైరీని ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య ముద్రించిన 2026 నూతన సంవత్సర డైరీని శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, వాల్మీకి విద్యాసంస్థల చైర్మన్ పవన్ కుమార్ రెడ్డి పట్టణంలోని వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. మొదటగా శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో ఫారుక్ పవన్ కుమార్ రెడ్డి కి దృశ్యాలువకప్పి, పూలమాలవేసి సన్మానించారు. అనంతరం టిడిపి నేత పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సూర్య దినపత్రిక యాజమాన్యం ముద్రించి అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో కూడా డైరీ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని కొనియాడారు. డైరీ రాయడం అంటే తనకెంతో ఇష్టమని తెలిపారు. ఈ సందర్భంగానే సూర్య దినపత్రిక యాజమాన్యం, ఆర్ ఎం.లక్ష్మీనారాయణ, పాత్రికేయులకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# హిందూ సాంప్రదాయాలను గౌరవిద్దాం

– వక్తల పిలుపు – ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాగానిపల్లి గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమం శనివారం నిర్వహించారు. హిందూ సమ్మేళన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సనాతన ధర్మం, కట్టుబొట్లను ప్రతి ఒక్కరూ తూ.చ తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వారసులమన్నారు. ప్రతి కుటుంబం ఇంటిలో భగవద్గీత, రామాయణం వంటి మన గ్రంథాలు ప్రస్తుతం పిల్లలకి చదివి వినిపించాలని వివరించారు. మన పూర్వీకుల ఆచార సాంప్రదాయాలను కచ్చితంగా పాటించాలని కోరారు. మన వేషధారణ కట్టు బొట్టు,సంప్రదాయాలు, కుస్తీ,కర్రసాము వంటి విద్యలను పిల్లలకు నేర్పించాలని,వాటిని భావితరాల వారికి అందించాలని,మనము ఎంతో ఘనంగా నిర్వహించే పండుగలు జాతరలలో కుటుంబ సమేతంగా వెళ్ళాలని, హిందూధర్మ సంరక్ష ణకు మన వంతు సహాయంగా ఉండాలని, ప్రతి గ్రామదేవాలయములో వారం వారం నిర్వహించే భజన, పూజా కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా దేవాలయానికి వెళ్లాలని,దేవుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు కచ్చితంగా కుటుంబ సభ్యులకు అందజేసి, వారసులకు హిందూ సంప్రదాయానికి సంబంధించిన పేర్లు మాత్రమే పెట్టాలని కోరారు. హిందూ సమ్మేళన కార్యక్రమంలో, ఆలయ ధర్మకర్త, శరత్ కుమార్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బుట్టి నాగభూషణం నాయుడు, చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి, సోమగుట్ట హను మంత్ రెడ్డి, ప్రధానవక్త, వేదవ్యాస్ జీ, మాతాజీ, మీనాక్షి బృంద జీ , పుట్టపర్తి ఇస్కాన్ టెంపుల్ ఎల్. లక్ష్మీనారాయణ, ఎం సుధాకర్, వై దామోదర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి, ఎస్. గంగిరెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీ నారాయణ, గంగులప్ప, ఎస్.సుధాకర్, ఈశ్వరమ్మ వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# పిఎబిఆర్ కుడి కాలువలో శివంపల్లి రైతుల శ్రమదానం

**- నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగింపు**

**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** మండల పరిధిలోని శివంపల్లి గ్రామ రైతులు శనివారం ఆదర్శవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మేడిమేకలపల్లి నుంచి నిడిగల్లు మధ్యలో ఉన్న పిఎబిఆర్ కుడి కాలువలో నీటి ప్రవాహానికి తీవ్ర అడ్డంకులుగా మారిన రాళ్లు, గుండ్లు, కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించేందుకు గ్రామ రైతులు స్వచ్ఛందంగా శ్రమదానం చేపట్టారు. కాలువలో ఏర్పాటుచేసిన పైపుల వద్ద పెద్ద ఎత్తున మట్టి, రాళ్లు పేరుకుపోవడంతో పాటు అడవి మొక్కలు విస్తరించడంతో నీరు ముందుకు సాగకుండా అడ్డుపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా కాలువకు నీరు వచ్చినా అది పూర్తిస్థాయిలో చెరువులు, పొలాలకు చేరే అవకాశం లేకుండా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలనే సదుద్దేశంతో రైతులంతా కలిసి శ్రమదానానికి పూనుకున్నారు. ఉదయం నుంచే కాలువ వద్దకు చేరుకున్న రైతులు కత్తులు, గడ్డపారలు, పారల సహాయంతో మొక్కలను తొలగించి, రాళ్లు గుండ్లను పక్కకు తరలించారు. పైపుల వద్ద ఉన్న అడ్డంకులను పూర్తిగా తొలగించి కాలువను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమం వల్ల నీటి ప్రవాహం సులభంగా జరిగి, చెరువులు నిండడంతో పాటు సాగునీరు పొలాలకు అందుతుందనే ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడకుండా తమ గ్రామానికి, తమ సాగుకు అవసరమైన పనులను తామే ముందుకు వచ్చి చేయడం వల్ల అందరికీ మేలు జరుగుతుందన్నారు. కాలువకు నీరు సక్రమంగా వస్తే పంటలకు జీవం పోసినట్లేనని, అందుకే శ్రమదానాన్ని ఒక ఉద్యమంలా చేపట్టామని తెలిపారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో శివంపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఉత్సాహంగా పాల్గొని, ఐక్యతతో పని చేసి కాలువను శుభ్రం చేశారు. రైతుల ఈ ప్రయత్నం ప్రాంతంలోని ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

### గ్రామంలో ఉపాధి హామీ

# పనులపై విచారణ




**నార్పల మేజర్ న్యూస్** మండలంలోని దుగుమర్రి గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు నిర్వహిస్తున్న గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై ప్రతి సోమవారం జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికలో ఉపాధి హామీలో జరుగుతున్న వాటిపై గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమస్య పరిష్కారం చేయడానికి సంబంధిత అధికారి ఏపిడి చెన్నకేశవులు, ఎంపీడీవో మమతా దేవి, ఏపీవో రామారావు ఉపాధి హామీ పనుల పై గ్రామంలో గ్రామ సభ నిర్వహించి విచారణ చేసినారు. నూతన ఫీల్డ్ అసిస్టెంట్ కేవలం రెండు వారాలు మాత్రమే పని పెట్టారని, 1లక్ష 60 వేల రూపాయలు కూలీలకు చెల్లించరన్నారు. తాము నిర్వహించిన నివేదిక జిల్లా కలెక్టర్ కు పంపుతామని ఎపిడి చెన్నకేశవులు తెలిపారు.

## శివ, అయ్యప్ప మాల ధారణ స్వాములకు దుప్పట్లు పంపిణీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో శివ, అయ్యప్ప మాలధరణ స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు రమణ వారి సతీమణి అరుణ వారి కుమార్తె వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా తడకలేరు వద్ద ఉన్న అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయంలో ఎంపిక చేసుకున్న శివ, అయ్యప్ప స్వాములకు 25 మందికి శనివారం దుప్పట్లు, టవళ్లతో పాటు వాటర్ బాటిల్ పళ్ళు దక్షిణ ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ధర్మకర్త, సంజీవరెడ్డి విద్యా వాలంటీరు మాజీ చైర్మన్ సోముగారి ప్రకాశ్ రెడ్డి మాజీ సర్పంచి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### డి ఎ అరియర్స్ జమ చేయడంలో

# గందరగోళాన్ని సరి చేయాలి..

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ**




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అధ్యక్షతన యూటీఎఫ్ ఆఫీసు లో నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఎన్ దేవేంద్రమ్మ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్ వి వి రమణయ్య హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన డి ఏ అరియర్స్ చాలా గందరగోళానికి దారితీసింది దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులకు సూచనలు చేసి ప్రతి ఒక్కరికి డిఏ అరియర్స్ వారి ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ, కోశాధికారి రాఘవేంద్ర జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీల, సంజీవ్ కుమార్, శేఖర్, చంద్రమోహన్, రామాంజనేయులు, ఓబులేసు ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు లింగమయ్య పాల్గొన్నారు.

### జిల్లా తెదేపా

# ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



**అమరాపురం మేజర్ న్యూస్** జనవరి 16: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రత్నమ్మ కె నరసింహమూర్తి లకు వారి స్వగృహం నందు బసవనపల్లి గ్రామ పంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకులు రత్నమ్మ నరసింహామూర్తికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు కేఎన్ఎమ్ రత్నమ్మ నరసింహా మూర్తి మాట్లాడుతూ పార్టీకి విధేయులుగా కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలియజేశారు. త్వరలోనే మీ పంచాయతీలో తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని అన్నారు. అనంతరం వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ కన్వీనర్ చంద్రశేఖర్ నాయక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కాంత రాజ్, డీలర్స్ మోహన్, రంగస్వామి, హాయ కట్ట అధ్యక్షుడు మధు సూదన్, మాజీ డీలర్ పాండురంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు నాయకులు శివకుమార్, రంగస్వామి, శివన్న, ఉమేష్, దొడ్డీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో నేడు మంత్రి పర్యటన

**- 10 వేలమొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం పట్టణంలో పర్యటించనున్నారు. ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం పట్టణం ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 చెట్లను నాటే కార్యక్రమాన్ని మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ ప్రారంభిస్తారనీ బిజెపి వర్గాలు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి బీజేపీ,టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రజల భద్రతే లక్ష్యం, అక్రమ ఫ్లెక్సీలపై కఠిన చర్యలు

**మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** మున్సిపాలిటీ పరిధిలో అనాధికార ఫ్లెక్సీలను పురపాలక సంఘం వారు గుర్తించడం జరిగినది. సదరు అనధికార ఫ్లెక్సీల వలన రోడ్డు మార్జిన్లలో, రోడ్లకు ఇరువైపులా, రోడ్డు కూడలిలో పెట్టడం వలన వాహనదారులకు దృశ్య మాన్యత వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నవి. అని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలియజేశారు. అట్లా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వలన జరిగే ప్రమాదాలకు వారే బాధ్యత వహించాలి. వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది. అనుమతి లేకుండా కట్టిన ఫ్లెక్సీలను తొలగించబడును. అనాధికార ఫ్లెక్సీలు వలన జరుగు నష్టముకు పురపాలక సంఘం వారు బాధ్యత వహించరు అని పట్టణ ప్రజలకు తెలియజేశారు.

### సామాజిక తనిఖీ బృందం

## అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించండి..

**ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్** మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ను తనిఖీ చేయడంలో సామాజిక తనిఖీ బృందం అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, తగిన నివేదిక ఇవ్వాలని ఎంపీడీవో. సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక బృందం అధికారులు ముగ్గురితో తొలుత సమావేశాన్ని నిర్వహించి, మండల పరిధిలోని 20 గ్రామ పంచాయితీలలో సంబంధించిన ఉపాధి హామీ పనులు 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులను, వాటికి సంబంధించిన రికార్డులను తీసుకొని పరిశీలించి నివేదిక తయారు చేస్తారని తెలిపారు. ఈ బృందం అధికారులు 25 రోజుల లోపల తనిఖీలు చేసి నివేదిక అందిస్తారని తెలిపారు. తనిఖీ బృందం ఇచ్చిన నివేదిక ప్రకారం తగిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

## నేడు యన్‌టిఆర్ 30వ వర్ధంతికి తరలిరండి



**అమరాపురం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని హేమావతి పంచాయితీ గొల్ల మారనపల్లి గ్రామంలో జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి హాజరవుతున్నారని తెదేపా పంచాయతీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కుమారస్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ్ రంగప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్ తెలిపారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు అనుబంధ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**రాప్తాడు మేజర్ న్యూస్:** మండలంలోని బొమ్మేపర్తి (జయలక్ష్మి పురం) లో శనివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో చెన్నైకి చెందిన శంకర నేత్రాలయ కంటి వైద్యశాల వైద్య సిబ్బంది నిర్వహించిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి అనూహ స్పందన వచ్చింది. బొమ్మేపర్తి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన రామినేపల్లి, గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు లింగనపల్లి రాప్తాడు హంపాపురం, ఎర్రగుంట, గాండ్లపర్తి, జి. కొత్తపల్లి గ్రామాల నుంచి కంటి వైద్య శిబిరానికి కంటి సమస్యలతో బాధపడుతున్న114 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 20 మందికి ఆపరేషన్ చేపించుకోవడానికి రేఫర్ చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఈ నెల 23వ తేదీ వరకు జరుగుతుందని, కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శంకర్ నేత్రాలయ ప్రాజెక్టు ఇంచార్జ్ భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామకమిటీల ఏర్పాటు

**– శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** పెనుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ, వార్డు స్థాయి కమిటీల నిర్మాణానికి సంబంధించిన అవగాహన కార్యక్రమం మాజీ మంత్రి,పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో, ఎలాంటి లోపాలు లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీలు పటిష్టంగా, త్వరితగతిన ఏర్పాటు చేసేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రతి స్థాయి నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందరికీ సరైన స్థానం లభించేలా, ప్రతి ఒక్కరి కృషి గుర్తింపు పొందేలా, పార్టీకి గట్టి పునాది వేసి భవిష్యత్తు విజయాలకు మార్గం సుగమం చేసేలా ఈ నిర్మాణం తీర్చిదిద్దాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే ఈ కమిటీలను పక్కాగా ఏర్పాటు చేసుకుంటే పరస్పర సమన్వయం మరింత మెరుగవడమే కాకుండా, సమస్య ఎదురైనప్పుడు సమిష్టిగా పోరాడేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించి ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఈ టాస్క్‌ను పూర్తి చేయడంలో మన పెనుకొండ నియోజకవర్గం ముందుండాలని ఉషాశ్రీ చరణ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు మధుమతి, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** పెనుకొండ శాసన సభ్యురాలు, మంత్రి సవితమ్మ పెనుగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ.. నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి పాటుపడుతుంటే వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయంటూ సగర (ఉప్పర) కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు విమర్శిం చారు. శనివారం మీడియాతో వారు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ రాష్ట్రంలోని పెనుకొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా ఉండేలా అభివృద్ధి చేయడం జరుగుతుందని.. కానీ వైసిపి జిల్లా అధ్యక్షురాలకి, వైసిపి నాయకులకు ఇవేమీ కనిపించలేదా? విమర్శించారు. మంత్రి సవితమ్మను విమర్శించే ముందు మీపాలనలో పెనుకొండ అభివృద్ధికి మీరేమీ చేశారు.. నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, వైసిపి నాయకులు సిద్ద లింగప్ప, చాకర్లపల్లి శ్రీరాములు ,మాగేచెరువు సర్పంచ్ నరసింహులు, హనుమంతు, పందిపర్తి శ్రీనివాసరెడ్డి ,డీలర్ లక్ష్మీ నరసింహులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గుడిబండ ఎంపీడీవో యంజార సిద్దేశ్వర స్వామి దర్శనం



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ ఎంపీడీవో కేశవరెడ్డి కుటుంబంతో కలిసి రత్నగిరి కొల్లాపురి అమ్మ వారికి పసుపు కుంకుమ పండ్లు అమ్మవారికి సమర్పించారు మరియు హేమావతి యంజార సిద్దేశ్వర స్వామి దర్శించుకున్నారు మరియు చిగతూర్పి ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ కూడా దర్శించుకున్నారు.



## అడవికి నిప్పు మానవాళికి ముప్పు

### అవగాహన సదస్సులో అటవీశాఖ అధికారులు

**కుందుర్పి (మేజర్ న్యూస్)** అడవికి నిప్పు పెట్టడంవల్ల మానవాళికి ముప్పు ఏర్పడుతుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు మండలపరిధిలోని అప్పిలేపల్లి గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో అడవికినిప్పు పెట్టడంవల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు.అటవీశాఖ అధికారి పరమేశ్వరప్ప ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ హసీనాబీఅతావుల అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో అటవీశాఖ అధికారి పరమేశ్వరప్ప మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లుప్రాణాధారం అని,అలాంటి చెట్లను నాటితే మనందరం సంపూర్ణ ఆరోగ్యం తో జీవిస్తామన్నారు.పలుచోట్ల అడవులకు కొండలకు నిప్పు పెట్టడంవల్ల మానవాళికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉదన్నారు.ఎన్నో సంవత్స రాలుగా పెంచిన చెట్లు కాలి పోవటమే కాకుండా అడివిలో జీవించే అనేక జంతువులు, పక్షులు,ఇతర ప్రాణులు ప్రాణాలు కోల్పోతాయని మూగజీవాలైన గొర్రెలు,మేకలు ఇతర పశువులకు కావాల్సిన ఆహారం కాలి బూడిద అయిపోతుందన్నారు.ప్రజలకు ఫలాలు ఇచ్చే పలు రకాల చెట్లుకూడా అగ్గికి ఆహుతిగా మారిపోతాయిఅన్నారు. ప్రజలందరూ చెట్లనుపెంచి మంచి ఆరోగ్యాన్ని పంచేందుకు ముందుకు రావాలని. అడవులు హరించే విధంగా నిప్పు పెట్టేటువంటి కార్యక్రమాలు చేపట్టొద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ అధికారులు మల్లికార్జున,సూర్యనారాయణ గ్రామపెద్దలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయ 556వ జయంతి వేడుకలు



**కదిరి, మేజర్ న్యూస్:** దేశ భాషలందు తెలుగులెస్స అంటూ తెలుగుభాష , తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలల తెలియ జేసి హైందవధర్మ పరిరక్షణ కోసం ఎన్నో చరిత్రాత్మకమైన దేవాలయాలను నిర్మించిన హైందవ రక్షకుడు, తాగు,సాగు నీటి కోసం చెరువులు, బావులను త్రవ్వించిన అపర భగీరథుడు,విజయ నగర సామ్రాజ్య అఖండ మహా చక్రవర్తి చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలని,వారి జయంతి సందర్భంగా రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపకులు తిరుమలశెట్టి, రెడ్డి శేఖర్ రాయల్ ఆదేశాల మేరకు శ్రీకృష్ణ దేవ రాయల వారి జయంతి ఉత్సవాలు ఊరూరా వాడవాడలా జనవరి 17 వ తేదీ నుంచి ఫిబ్రవరి 16 వరకు జరపాలని నిర్ణయించడం జరిగింది. రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయల 555 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. రాయలేలిన సీమ రతనాలసీమ గా పిలుచుకుంటున్నాం అంటే అందుకు శ్రీ కృష్ణ దేవరాయలు కులాలకు, మతాలకు, వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా అందించిన స్వర్ణయుగ పరిపాలనే అందుకు ప్రధాన కారణం అని తెలిపారు. చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటువంటి మహా చక్రవర్తి జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించారని ఇప్పటికైనా చరిత్ర మరువని యోధుడు శ్రీకృష్ణదేవరాయల వారి గురించి భవిష్యత్ తరాలకు అందించాలని అంటే విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో ప్రధాన శీర్షికలో చేర్చాలన్నారు. అంతే కాకుండా ఆయన జయంతిని, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రాయలసీమ యూత్ వింగ్ కన్వీనర్ కుటాల లక్ష్మణ, కదిరి నియోజకవర్గం యూత్ వింగ్ కన్వీనర్ తలుపుల సుదర్శన్ రాయల్ , ప్రధాన కార్యదర్శి కరావుల సతీష్ బలిజ పెద్దలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీ కృష్ణ దేవరాయల జయం తిని అధికారికంగా జరపలేని పక్షంలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరపున ప్రజా పోరాటానికి సైతం సిద్ధం అని తెలియజేశారు.ఈ జయంతి వేడుకల్లో వెంకటరమణ, సుబ్బరామయ్య , ప్రశాంత్ , తలుపుల ప్రభాకర్, కురకుల రాజారామ్ , విశ్వనాథ్,మధు,ముద్దం శెట్టి శివశంకర్ , రెడ్డి రాయల్, మంజునాథ్, కుటాల గణేష్ , చక్రి , వెంకటేష్ , తలుపుల రామాంజనేయులు, తలుపుల సుధాకర్, శివ, ఆకుల హరి ప్రసాద్ , హరీష్ , కాకర్ల శరత్,రాజ శేఖర్,సోమశేఖర్, ప్రదీప్ తదితర బలిజ కులస్తులు పాల్గొని శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘన నివాళి అర్పించారు.

## మహేష్ ఆత్మహత్యకు.. మానసిక ఒత్తిడి, వ్యక్తిగత కారణాలే..

- మృతుడి సోదరుడి హరీష్ ఫిర్యాదు..
- ఇందులో పోలీసులు నిర్లక్ష్యం ఎంత మాత్రం లేదు
- సోషల్ మీడియాలో వచ్చే అపోహాలు నమ్మకండి..
- పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప
- వ్యక్తిగత కారణాలు మానసిక ఒత్తిడితోనే ఆత్మహత్య..
- పోలీసులు వెంటనే స్పందించి సహాయక చర్యలు తీసుకున్నారు

**గోరంట్ల, మేజర్‌న్యూస్:** మహేష్ ఆత్మహత్యకు మానసిక ఒత్తిడి వ్యక్తిగత కారణాల వల్లే గొరంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక వ్యక్తి ఆత్మహత్య (సూసైడల్ డెత్ )ఘటనలో వ్యక్తిగత కారణాలు మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నాడు తప్ప, ఇందులో ఎవరిపైన, ఏ సమస్త పైన కానీ, పోలీసుల కానీ ఎటువంటి సంబంధం లేదని మృతుడు సోదరుడు శ్యాంపురం హరీష్ లిఖితపూర్వకంగా పోలీస్ ఫిర్యాదులో పేర్కొన్నారని, పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప తెలియజేశారు. ఇందులో పోలీసుల నిర్లక్ష్యం ఎంత మాత్రం లేదని సకాలంలో స్పందించారని, సోషల్ మీడియాలో వచ్చే అపోహాలు ప్రజలు నమ్మకండి అని సిఐ తెలియ జేశారు, ఈ కేసుకు సంబంధించి ప్రజల్లో ఎలాంటి అపోహాలు తలెత్తకుండా వాస్తవాలను స్పష్టంగా తెలియజేయడం జరుగుతోందన్నారు. వానవోలు గ్రామం, గొరంట్ల మండలానికి చెందిన శ్యాంపురం మహేష్ (38) అనే వ్యక్తి గతంలో హట్సన్ మిల్క్ డెయిరీలో పని చేసి, తన పీఎఫ్ మొత్తం పెండింగ్‌లో ఉండటంతో మానసిక ఒత్తిడికి లోనయ్యాడన్నారు, ఈ నేపథ్యంలో 16-01-2026 సాయంత్రం మల్లెల గ్రామంలో జరిగిన చిన్నపాటి గొడవ విషయమై డయల్--100 కాల్ అందడంతో, బ్లూ కోల్ట్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని స్నేహ పూర్వకంగా పరిష్కరించారు. అవసరమైతే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వవచ్చని మృతుడికి సూచించారు, అనంతరం గొరంట్ల పోలీస్ స్టేషన్‌లో ఉన్న సమయంలో, మృతుడు అకస్మాత్తుగా విషపదార్థాన్ని సేవించాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీస్ సిబ్బంది ఎటువంటి ఆలస్యం చేయకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టి, మృతుడిని తొలుత గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారాన్ని పోలీసులు మృతుడి భార్య బంధువులకు తెలియ జేశారని అయితే అతని మానసిక పరిస్థితి బాగాలేదని తెలియజేశారన్నారు, గతంలో కూడా అనేకమార్లు ఇలా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని కుటుంబ సభ్యులు కూడా తెలియ జేసినట్లు అయితే చికిత్స పొందుతూ 16-01-2026 రాత్రి మృతి చెందాడు,తేదీ 17-01-2026 న మృతుడి సోదరుడు శ్యాంపురం హరీష్ ఇచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదులో, ఈ ఘటన పూర్తిగా వ్యక్తిగత కారణాల వల్ల, మానసిక ఒత్తిడితో జరిగిన ఆత్మహత్యగా పేర్కొంటూ, ఈ విషయంలో ఎవరిపైనా, ఏ సంస్థపై గానీ, పోలీసులపై గానీ ఎటువంటి అనుమానం లేదా ఆరోపణలు లేవని స్పష్టంగా తెలిపారు, ఈ మేరకు గొరంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.05/2026 యూ /ఎస్ 194 బి ఎన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో చట్టపరంగా విచారణ కొనసాగు తోందన్నారు, అందు బాటులో ఉన్న ఆధారాల ప్రకారం ఇది పూర్తిగా స్వయంకృత ఆత్మహత్య ఘటనగా నిర్ధారణ అయ్యిందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు లేదా అసత్య ప్రచారాలను నమ్మకూడదని డి.ఎస్.పి ప్రకటనలో తెలియజేశారు.

## పెద్దకోట్ల సంపు నిర్వహణ బాధ్యతలు స్వీకరించిన కొణిదెల రాజశేఖర్



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండలంలోని పెద్దకోట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా) సంప్ నిర్వహణ బాధ్యతల్లో మార్పు చోటుచేసుకుంది. ఈ సంప్ నిర్వహణకు సంబంధించిన టెండర్ మాజీ తెదేపా మండల అధ్యక్షుడు కొనిదెల రాజశేఖర్‌కు దక్కిన నేపథ్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దకోట్ల ఆర్డబ్ల్యూఎస్ సంపు ప్రాంగణంలో తెదేపా మండల కన్వీనర్ కూచి రాము అధ్యక్షతన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు సంప్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కొనిదెల రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఆర్డబ్ల్యూఎస్ సంపు తాడిమర్రి మండలంలోని మొత్తం 13 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్న ముఖ్యమైన కేంద్రం అని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు లేదా మరమ్మత్తుల అవసరం ఏర్పడితే, వాటన్నింటినీ కొనిదెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో సమర్థవంతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర తాగునీటి సరఫరా లక్ష్యంగా పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రమణ, పెద్దకోట్ల పార్థతో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆర్డబ్ల్యూఎస్ సంపు నిర్వహణ బాధ్యతల మార్పుతో మండలంలోని గ్రామాలకు మరింత మెరుగైన తాగునీటి సదుపాయం అందుతుందనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

# నంబూరి వైన్ షాప్‌పై దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

**రూ.3 లక్షల ఆస్తి నష్టం.**
**నిందితులకు 14 రోజుల రిమాండ్ విధింపు..**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.జిల్లా కేంద్రంలోని నంబూరి వైన్ షాప్‌పై దాడి చేసి నిప్పంటించడంతో పాటు సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం కలిగించిన ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి నాల్గవ పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నట్లు సి.ఐ జగదీష్ తెలిపారు.

ఈ నెల 12/13-01-2026 తేదీల మధ్య అర్ధరాత్రి సమయంలో అనంతపురం నగరంలోని నంబూరి వైన్ షాప్‌పై దాడి చేసి షాపుకు నిప్పంటించడంతో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడైన లక్ష్మీ నగర్‌కు చెందిన దొండ్లగు మోహన్ కుమార్, అతని తమ్ముడు అఖిల్ కుమార్, అలాగే అఖిల్ కుమార్ స్నేహితుడైన కళావతి కొట్టాలకు చెందిన బాబా ఫక్రుద్దీన్, గాబరాలను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అనంతరం నిందితులను ఈరోజు అనంతపురం ఎక్సైజ్ కోర్టులో హాజరు పరిచారు. కేసును విచారించిన జడ్జి



హారిక ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వారిని జిల్లా జైలుకు తరలించినట్లు సి.ఐ జగదీష్ వెల్లడించారు.నగరంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### జనసేన ఆధ్వర్యంలో

# అట్టహాసంగా కబడ్డీ పోటీలు

**టాస్ వేసి, కబడి కూతకు వెళ్లి పోటీలను ప్రారంభించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్**
**నిర్వాహకులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్‌కు ప్రత్యేక అభినందనలు..**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం నారాయణపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన నగర కార్యదర్శులు వల్లం శెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తుల కబడ్డీ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ టాస్ వేసి, కూతకు వెళ్లి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ముందుగా ఆయన ఈ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన 25 కబడి జట్ల కెప్టెన్లు, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సంక్రాంతి పండుగ ఇంకా ముగియలేదని.. నారాయణపురం పంచాయతీలో ఆ సందడి ఇంకా కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎప్పుడు క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని, ఆ దిశగా జనసేన పార్టీ నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ లు ఇంత భారీ స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. విజేతలకు భారీ నగదు ప్రోత్సాహం అందిస్తుండడం పట్ల వరుణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీలను జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు పర్యవేక్షించగా.. టీ.సి.వరుణ్ నారాయణపురం గ్రామ పెద్దలు, కూటమి నేతలు, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పోటీలను వీక్షించారు. ఆదివారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు రమణ లాల్ స్వామి రాయల్ తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధూ జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శి లు సంపత్, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, మంజుల, శరణ్య, నారాయణపురం గ్రామ పెద్దలు బళ్లారి తిరుపతయ్య, పెండ్యాల వెంకటప్ప, ఎత్తు రాజుల ప్రసాద్, వల్లం శెట్టి నాగరాజు, బళ్లారి వెంకటేశు, కంట సతీష్, కంఠ సుధాకర్, మామిళ్ళ రాము, పూలశెట్టి నారాయణస్వామి, పూల శెట్టి గణేష్, పావురాల బాబు, యనముల నాగార్జున, చాకలి జగన్, నా.ఆరిఫ్, అజయ్, సునీల్, బళ్ళారి తిలక్, మరియు నారాయణపురం గ్రామ యూత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### పేదల సంక్షేమం, అభివృద్ధియే

# కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం..

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయించాలి.
- 23న మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 10వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ.
- నియోజకవర్గ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు.



**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నియోజకవర్గంలోని 5 మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్.ఐలు, సర్వేయర్లు, ఏపీఓలకు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సూచించారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం 5 మండలాల అధికారులతో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గవ్యాప్తంగా పేదవారు, అర్హత ఉన్నవారు ఎంత మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి? ఎంత మందికి కొత్త స్థలాలు ఇవ్వాలి? ఎంత మందికి ఇవ్వడానికి అవకాశం ఉంది? కొత్తవారికి స్థలాలు ఇవ్వడానికి స్థల సేకరణ ఎలా చేయాలి? అనే అంశాలన్నింటిపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈనెల 23న విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా 10వేల మంది అర్హులకు ఇళ్ల పట్టాలు పంచేందుకు అవసరమైన చర్యలను అధికారులు చేపట్టాలన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇళ్ల పట్టాల పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరగాలని, దీనికి అనువైన ఏర్పాట్లు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ చేస్తున్న కృషికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అద్దం పట్టేలా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో అన్ని వర్గాలకు అవసరమైన విధంగా శ్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు కూడా అధికారులు దృష్టిపెట్టాలన్నారు.. స్థల సేకరణ చేసి, ప్రతి గ్రామంలో అన్ని వర్గాలకు శ్మశానవాటికలు కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అధికారులు దీనిపై కసరత్తు చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు.

### కళాకారులకు

# ప్రభుత్వ ప్రోత్సాహం

**- ఎంపీ పార్థసారథి హామీ**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంటు పరిధిలో అర్హులైన కళాకారులందరికి ప్రభుత్వం నుంచి అవసరమైన ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తానని హిందూపురం పార్లమెంటు సభ్యుడు బికె పార్థసారథి హామీ ఇచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్లలో రెండు రోజులపాటు జరిగిన గోరంట్ల కళోత్సవం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విశ్వంభర కల్చరల్ సొసైటీ మరియు రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో చరిత్రకారుడు మైనాస్వామి అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ కళాకారులకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు విషయం, కళా నిలయం నిర్మాణం వంటి వాటికి సంబంధితులతో మాట్లాడతానని ఎంపీ చెప్పారు. కళలకు - కళాకారులకు ఆదరణ తగ్గుతుండడం పట్ల పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న కళలను తిరిగి ప్రజలకు చేరువ చేయడం కోసం కళానిలయాలు అవసరమని చరిత్రకారుడు మైనాస్వామి విజ్ఞప్తి చేశారు. పేద కళాకారులకు పింఛన్లు ఇచ్చే విషయం పరిశీలించాలని ఆయన కోరారు. గోరంట్లలో నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగడానికి మరియు రానున్న ఉగాది సందర్భంగా ప్రతిభ పురస్కారాలను ఇవ్వడానికి తాను ముందుండి పనిచేస్తానని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు జీఎం సురేష్ పేర్కొన్నారు. ఒడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి పౌరాణిక పద్యాలు పాడారు. తెలుగుదేశం నాయకులు అశ్వర్థరెడ్డి, దేవా నరసింహులు, ఉత్సవ నిర్వాహకులు నాగభూషణ, రామాంజనేయులు ఉపాధ్యాయులు జగదీష్, శేఖర్, తేజ తదితరులు సభలో మాట్లాడారు. చెక్కభజన, కోలాటం, విరాటపర్వం, తప్పెట్లు, భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.



# చరిత్రలో గుర్తుండిపోయే మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్

**- ఎన్టీఆర్, పరిటాలరవి వర్ధంతి సందర్భంగా నేడు ధర్మవరంలో నాటిక**

**హాజరవుతున్న మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్, మధు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: చరిత్రలో గుర్తుండి పోయే మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఏపీ సీడ్స్, దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కమతం కాటమయ్య, రాళ్లపల్లి షరీఫ్ లు పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 30 వర్ధంతి సందర్భంగా ఆదివారం ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజున ఉదయం 9:30 గంటలకు ధర్మవరం పట్టణం ఎన్టీఆర్ సర్కిల్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పరిటాల శ్రీరామ్ పూలమాలలతో ఘనంగా నివాళుకార్పిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలో గల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గ,మండల నాయకులు,మండల, పట్టణ అధ్యక్షులు మండల,పట్టణ కమిటీల నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు,బూత్ కమిటీ సభ్యులు,వార్డ్ కమిటీ సభ్యులు, తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటీడీపీ,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అనుబంధ సంఘాల కుటుంబ సభ్యులు ఎన్టీఆర్, ఎన్.బి.కె అభిమాన సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్లోగల తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలన్నారు. పార్టీ కార్యాలయం నుండి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు.

**ఉచిత నాటక ప్రదర్శన...**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మరియు మాజీ మంత్రివర్యులు పెనుకొండ శాసనసభ్యులు పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆమహా నాయకులను స్మరించుకుంటూ షాస్టాశీకములు అను నాటకం ఆదివారం రోజున సాయంత్రం 7:00 గంటలకు ధర్మవరం పట్టణం కాలేజి సర్కిల్లో గల హైస్కూల్ గ్రౌండ్ నందు ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉచిత నాటక ప్రదర్శన ఉంటుందని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ధర్మవరం శాసనసభ్యులు ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నారన్నారు. కావున ఈ కార్యక్రమమునకు ధర్మవరం నియోజకవర్గంలో గల ప్రజలు,ఎన్డీఏ పార్టీల కుటుంబ సభ్యులందరూ హాజరై నాటక ప్రదర్శనను దిగ్విజయం చేయాలని టీడీపీ నాయకులు తెలిపారు.

# 31 మున్సిపల్ సీట్లతో బీఎస్పీ గెలుపు అద్భుతం

**- సాకే వినయ్ కుమార్**



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:మహారాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అద్భుత విజయం సాధించిందని బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి సాకే వినయ్ కుమార్ పేర్కొన్నారు.మహారాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అద్భుతమైన విజయాన్ని నమోదు చేసుకుని దేశ రాజకీయాల్లో తన బలమైన ఉనికిని మరోసారి చాటుకుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ నాగపూర్లో 13, చంద్రపూర్లో 8, అమరావతిలో 7, షోలాపూర్, థానే,అహ్మద్నగర్లలో ఒక్కో సీటు చొప్పున మొత్తం 31 మున్సిపల్ సీట్లను బీఎస్పీ పార్టీ గెలుచుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.దేశంలో బీఎస్పీ పార్టీ పని అయిపో యిందని, పార్టీకి భవిష్యత్తు లేదని మాట్లాడిన రాజకీయ చెంచాలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి సమాధానం చెప్పా యన్నారు. బీహార్, పంజాబ్, కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో బీఎస్పీ సాధిస్తున్న వరుస విజయాలను చూస్తే విమర్శకులు తమ మాటలకే తామే సిగ్గుపడే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు.అలాగే ఆంధ్రప్రదేశ్లో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ వేగంగా పుంజుకుంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని,బహుజనుల హక్కు లు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం బీఎస్పీ చేస్తున్న పోరాటానికి ప్రజల నుంచి విశేషమైన మద్దతు లభిస్తోందని తెలిపారు.

## రథసప్తమి

# గోడపత్రికల ఆవిష్కరణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రసిద్ధ చారిత్రక దేవాలయం బూదగవి సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి వేడుకలకు సంబంధించి గోడపత్రికలను ఆలయ కమిటీ చైర్మన్ చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రథసప్తమి వేడుకలకు సంబంధించి వివరాలను శనివారం వెల్లడించారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘ శుద్ధ షష్టి 2026 జనవరి 24వ తేదీ శనివారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9 గంటల వరకు మహాగణపతి పూజ, గంగపూజ, గో పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ ఆరాధన, కలశ స్థాపన, నవగ్రహ మృత్యుంజయ మూల మంత్ర హెూమాలు, మంత్రపుష్పం, అష్టావధాన సేవ, మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉండునని తెలిపారు. శుద్ధ సప్తమి 2026 జనవరి 25 ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు రథసప్తమని పురస్కరించుకొని సూర్య దేవాలయంలో విశేష పూజలు జరగనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం ఐదు గంటల నుండి 7 గంటల వరకు ప్రాతకాల షోడ శోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, సూర్యునికి మహాసార పూర్వక అరుణ రుద్రాభిషేకం, మహా మంగళ హారతి, 7 గంటల నుంచి 9.30 వరకు ఛాయా ఉష సమేత సూర్య నారాయణ స్వామి కళ్యాణ మహెూత్సవం, తదుపరి మహాగణపతి హెూమం, నవగ్రహ హెూమం, ఆయుష్య హెూమం, రుద్ర స్వాహాకార హెూమం, మహా సార పూర్వక అరుణ హెూమం, దుర్గాసూక్త హెూమం, మహా పూర్ణహుతి, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉండనని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యావన్మంది భక్తులు, పెద్ద ఎత్తున ప్రజలు బూదగవి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలకు తరలిరావాలని ఆలయ కమిటీ చైర్మన్ చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్, కృష్ణమోహన్, సుధాకర్, అర్చకులు నాగభూషణ్, వీరేశు స్వామి, మాజీ ఎంపీటీసీ రామస్వామి, భీమన్న, శివశంకర్, నాగరాజ్, చక్రి, శీన తదితరులు పాల్గొన్నారు.



# గాలి మరల గ్రీన్ కో కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి..



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలంలో చోళసముద్రం గ్రామంలో సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోవిందు అనే రైతు పొలాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ సుద్దాల లక్ష్మీదేవి భర్త గోవిందు పొలం సర్వే నెంబర్ 65-1,ఖాజా నంబర్ 312 లో ఎ, 2.82 సెంట్లు భూమి ఉన్నది అభూమి లో గ్రీన్ కో కంపెనీ గాలి మరలు 35నంబర్ ఫ్యాన్, రెండు ఫోల్స్ రైతు కు నష్టపరిహారం ఇవ్వకుండా అక్రమంగా దౌర్జన్యంగా వేశారు దీనిని సీపీఎం పార్టీ, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు వెంటనే రైతు పొలంలో వేసిన ఫ్యాను రెక్క, రెండు పోల్స్ ఒక ఎకరా భూమి లో ఉన్నాయని గ్రీన్ కో యాజమాన్యం రైతు కు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పుకుంటూ తన ఆఫీసులు చుట్టూ తిప్పుకుంటూ ఇప్పటికి 8 మంది సైట్ ఇంజనీర్ లు మారినరన్నారు కానీ రైతు కు మాత్రం న్యాయం జరగలేదన్నారు ఇప్పటి కైనా యాజమాన్యం స్పందించి రైతు తో చర్చించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి ం. కరీమ్ సాబ్ రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటేష్ కార్యదర్శి వీరప్ప, మేకల పెద్దన్న నాగేష్, గోవిందు నాగరాజు రైతు కూలీ సంఘం నాయకులు సంజప్ప తదితరులు పాల్గొన్నారు

# వందేళ్ల చరిత్రకు వేదికైన ఖమ్మం మహాసభ

**నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి గోపాల్**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** ఖమ్మంలో జరగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల ముగింపు సభకు నియోజకవర్గంలో నుండి భారీగా తరలిన సిపిఐ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ రైతు కార్మిక సమస్యలే అజెండగా సిపిఐ శతాబ్ది సభ తీర్మానమని, ప్రజల పక్షమే మా రాజకీయాలని, లక్షల స్వరాలతో మారు మ్రోగునున్న కమ్యూనిస్ట్ నినాదాలు, మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ కు వ్యతిరేకంగా సామ్రాజవాద ప్రపంచీకరణ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ ప్రజాస్వామ్య లౌకిక సామాజిక న్యాయం సోషలిస్ట్ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలను నిర్వహిస్తూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్, బ్రహ్మసముద్రం కార్యదర్శి నాగరాజు నాయక్త, కుందుర్పి కార్యదర్శి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐకు ఆహ్వానం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్కు నూతనంగా నియమితులైన ఎస్సై ఎస్ కే వలీ భాష కు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగవనపల్లి శివకుమార్ మరియు మండల ప్రధాన కార్యదర్శి ఉదగూరు ముద్దరాజు, 108 నరసింహ మూర్తి పూలమాలలు వేసి శాలాలతో సత్కరించి ఆహ్వానం పలికారును. ఎస్సై ఎస్ కే వలీ భాష మాట్లాడుతూ ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం మీ అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే నాయకులు నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు.

## భూ కబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### – జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా.. భూ కబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర్ కార్యదర్శి ఎన్ శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద సీపీఐ నగర సమితి సహాయ కార్యదర్శి బి రమణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి అనేకమంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, 2024 శాసనసభ ఎన్నికల్లో దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి.. నగరంలో ప్రజల ఆస్తుల రక్షణ లేకుండా పోతుందని,రోజూ దౌర్జన్యాలు, భూకబ్జాలు, బెదిరింపులు, నిత్య వసూళ్లతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అవినీతికి కేంద్రంగా మార్చారని ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులకంటే రౌడీషీటర్లు, హత్యలు--దోపిడీలకు పాల్పడిన నేరచరిత్ర కలిగిన వ్యక్తులే తిరుగుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తన బినామీ గంగారాం ద్వారా మాఫియా తరహా పాలనను అమలు చేస్తున్నారని విమర్శించారు. అలెగ్జాండర్ హోటల్ మేనేజర్ ఉచితంగా గదులు ఇవ్వలేదన్న కారణంతో దాడి చేయడం, కళ్యాణదుర్గం రోడ్డులోని శ్రీ సాగర్ బార్‌పై స్వయంగా ఎమ్మెల్యే దాడి చేసి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు.అదేవిధంగా జనశక్తినగర్‌లో మగ్బూల్ బాషాకు చెందిన 9.5 సెంట్ల స్థలం, సోమనాథనగర్‌లో బుడబుడకల వారికి చెందిన 3.5 ఎకరాల భూమి, జడ్జి రామచంద్ర గారికి చెందిన 2 ఎకరాల భూమి, రిటైర్డ్ తహసీల్దార్ పగడాల మల్లికార్జునకు చెందిన 10 సెంట్ల స్థలం, సవేరా హాస్పిటల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు వసూలు చేయడం, బస్సుల పుల్లన్నకు చెందిన 80 సెంట్ల భూమి, బళ్లారి బైపాస్‌లో బ్రాహ్మణులకు చెందిన 28 సెంట్లు, రాజీవ్ కాలనీలో 2.5 ఎకరాల భూమి, నారాయణపురంలో స్వప్న కుటుంబీకుల 43 సెంట్ల స్థలం, మరణించిన పెద్ద నారప్ప భూమిని అక్రమంగా అనుచరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించడం వంటి అనేక భూకబ్జాలు జరిగాయని పేర్కొన్నారు.శారదా నగర్‌లో గత 33 ఏళ్లుగా నివసిస్తున్న బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కనకదుర్గమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించిన అనంతరం, జీపీఏ ఉందని చెప్పి.. వారి సభ్యులపై దాడి చేసిన ఘటన అత్యంత అమానుషమని అన్నారు. అష్ట హాస్పిటల్‌కు చెందిన విలువైన భూమిపై నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకుని, బలవంతంగా ప్రవేశించి సిబ్బందిపై దాడి చేసి తాళాలు వేసిన ఘటన కూడా జరిగిందన్నారు.

"ప్రజల మాన--ప్రాణాలు, ఆస్తులు కాపాడతాను" అని చెప్పిన ఎమ్మెల్యే గత 20 నెలలుగా నగరంలో వరుస కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి అనేక ఘటనలు జరుగుతున్నప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, ప్రజల ప్రాణాలు,ఆస్తులు రక్షించాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనని స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, ఆయ అనుచరులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూకబ్జా ముఠాపై ఉక్కుపాదం మోపాలని, రౌడీ మూకలను జిల్లా బహిష్కరణ చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మావతమ్మ, సి. లింగమయ్య, సంతోష్ కుమార్, కుళ్లాయి స్వామి, నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు, అలీ పీరా, ఎల్లుట్ల నారాయణస్వామి, రామాంజనేయులు, రాజు, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి, ఉమా మహేష్, మంజునాథ్, ఆనంద్, శ్రీనివాసు, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ప్రజాకవి యోగివేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ పండుగ నిర్వహించడం కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ప్రాంతంలోని కటారుపల్లి నందు వేమన జయంతి సందర్భంగా మహానుభావుడు పద్యాలతో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడి, ఆయన జీవితమే పద్యాలతో అంకితం చేసి గొప్ప వ్యక్తి పద్యాలు ఊపిరిగా జీవనం కొనసాగించాలన్నారు. ఆయన చాటి చెప్పిన ప్రజాకవి ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరగడం ప్రత్యేక ధన్య వాడాలన్నారు. రాష్ట్ర పండుగ వేమన జయంతిని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ట్లు పేర్కొన్నారు.

## ఎన్టీ రామారావు వర్ధంతి జయప్రదం చేయండి

### మెగా రక్తదాన శిబిరానికి తెదేపా కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చిన పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి నేపథ్యంలో ఆదివారం రాయదుర్గం పట్టణంలోనే బళ్లారి రోడ్డులో ఉన్న సీతారామాంజనేయ కళ్యాణ మండపం నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మండలంలోని తెదేపా కార్యకర్తలు నాయకులు, యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు... ఈ సందర్భంగా ఎన్టీ రామారావు వర్ధంతిని జయప్రదం చేయాలని ఆకాంక్షించారు.

## బకాయిల చెల్లింపులు..

# సాంకేతిక లోపాలను సరిచేయాలి

### .. ఎస్టియు





**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కరువుభత్యం చెల్లింపులోఎదురవుతున్నసాంకేతిక ఇబ్బందులను తొలగించి ప్రతి ఉద్యోగికి కరువుభత్యం బకాయిలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, గోపాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2018, 2019 సంవత్సరాలకు సంబంధించిన డిఏ బకాయిల చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారంచుట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. వివిధ సాంకేతిక కారణాలతో జిల్లా వ్యాప్తంగా చాలా మండలాల్లో సిపిఎస్ ఉద్యోగులకు కరువు భత్యం బకాయిలు ఖాతాల్లో జమకాలేదన్నారు. 2022 ఏప్రిల్ నెలలో ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో హడావుడిగా బిల్లులు సబ్మిట్ చెయ మనడంతో చాలా మంది డిడివోలు సకాలంలో బిల్లులు సబ్మిట్ చేయలేకపో యారని తెలిపారు. కొంతమంది డి డి వో లు బిల్లులు సబ్మిట్ చేసినప్పటికీ వివిధ రకాల కారణాలతో ట్రెజరీ అధికారులు బిల్లులను రిజెక్ట్ చేయడం, రిజెక్ట్ చేయబడ్డ బిల్లులను రీసబ్మిట్ చేసే అవకాశం డిడిఓ లకు కల్పించకపోవడం జరిగిందన్నారు. సిఎఫ్ఎంఎస్ సైట్లో సాంకేతిక కారణాల వలన ఆరు విడుదల బిల్లులు పెట్టినప్పటికీ కొంతమంది ఉద్యోగులకు ఒకటి రెండు విడతల బకాయిలు మాత్రమే జమ కావడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా ఉద్యోగులకు అందాల్సిన బకాయిలు అందకపోవడం అన్యాయమన్నారు. ప్రతి ఉద్యోగి వేల రూపాయల బకా యిలు నష్టపోవడం జరుగుతున్నదని తెలిపారు. తక్షణం సి ఎఫ్ఎంఎస్ సైట్ లో పెండింగ్ లేదా రిజిస్ట చేయబడిన డిఏ బిల్లులను తిరిగి అప్లో డ్ చేయడానికి అవకాశం కల్పిస్తూ రీ సబ్మిట్ చేయడానికి డిడిఓ లకు అవకాశం ఇచ్చి ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగికి అన్ని విడతల బకాయిలు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించి, 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని,సరెండర్ లీవ్ బకాయిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా

# నిలిచిన వ్యక్తి మన ఎన్టీఆర్..

### టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్

### నేడు యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి...



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని రామగిరి మండలం టిడిపి యువ నాయకుడు కుంటిమద్ది మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం నటుడు మాత్రమే కాదు ఆయన తెలుగువారికి ఒక ఆదర్శం ఒక నాయకుడు ఒక సంస్కృతికి ప్రతీక అందుకే ఆయనను విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అని తెలుగుజాతి ముద్దుబిడ్డ అని పిలుస్తారు. రైతులకు సామాన్యులకు ప్రాధాన్యతనిస్తూ పాలనలో అనేక సంస్థలను తీసుకువచ్చారు. పేదవాడే నా దేవుడు అంటూ పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సమాజమే నా దేవాలయం అనే నినాదంతో పనిచేశారు. ప్రజల సమస్యలను తీర్చాలని సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి చైతన్య రథం యాత్రతో ప్రజల్లోకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటారు. తెలుగు సినిమా రంగంలో తనదైన ముద్రని వేసుకొని పౌరాణిక, సాంఘిక, జానపద పాత్రల్లో తనదైన ముద్రవేశారు. ఈ సందర్భంగా ఇలాంటి మహోన్నత వ్యక్తికి ఘన నివాళులు అర్పిద్దాం అని మారుతి ప్రసాద్ పేర్కొన్నారు.

## డి ఏ బకాయిల వ్యత్యాసాలు సవరించాలి: ఆపస్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన కరవు భత్యం బకాయిల చెల్లింపుల్లో సాంకేతిక కారణాల వలన తీవ్ర అసమానతలు నెలకొన్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ కొంతమందికి మాత్రమే 2018 మరియు 2019 సంబంధించిన డీఏ బకాయలు పూర్తిగా చెల్లించగా.. ఇదే అర్హత ఉన్న కొంతమందికి ఒక విడత మాత్రమే పడింది. మిగిలిన వాళ్ళకి ఒక విడత కూడా పడలేదు, సబ్మిట్ చేసిన బిల్లులు 2022 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ లో ఖజానా శాఖలో బిల్లులు రిజెక్ట్ అయి సి ఎఫ్ ఎం ఎస్ పోర్టల్ లో కూడా రిజెక్ట్ అయినవి బిల్లులో మళ్లీ సబ్మిట్ చేసే దానికి అవకాశం లేక బిల్లులు సబ్మిట్ చేసే దానికి తక్కువ సమయం ఉండడం వలన చాలామంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిఏ బకాయిలు అందలేదు. కావున సిఎఫ్ఎంఎస్ పోర్టల్ లో రీ సబ్మిట్ చేయడానికి అవకాశం కల్పించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందరికీ డిఏ బకాయిలు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో కోరారు.




## ఖమ్మం శతవార్షికోత్సవాలకు

# కదిలిన ఎర్రదళం

**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవ కార్యక్రమానికి కుందుర్పి మండలం నుండి శనివారం అధిక సంఖ్యలో కమ్యూనిస్టులు తరలి వెళ్లారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఖమ్మంలో తలపెట్టిన శత వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి మండలం నుండి ఆపార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రధాన వీధుల గుండా ర్యాలీగా నిర్వహించి ఖమ్మంలో జరిగే కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయండి





**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 17:** మండల కేంద్రంలో ఎన్టీఆర్ కూడలి నందు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి తరలిరావాలని మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి మరియు ప్రధాన కార్యదర్శి నాగరాజు కోరారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కావున నేడు 11 గంటలకు అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు లీడర్లు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం నివాళులు అర్పించడానికి రావాలని విజ్ఞప్తి మరియు హేమావతి పంచాయతీ గొల్ల మారనపల్లి గ్రామంలో 2 గంటలకు జరుగు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నారు తెలుగుదేశం పార్టీ లీడర్లు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

### కరవు భత్యం బకాయిల చెల్లింపులో
# సాంకేతిక లోపాలను సరిచేయండి.. ఎస్ టి యు



అనంతపురం విద్య మేజర్ న్యూస్: కరవు భత్యం చెల్లింపులో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి ప్రతి ఉద్యోగికి కరవు భత్యం బకాయిలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు జిల్లా ఉప ఖజానా శాఖాధికారి రాణీ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 2018,2019 సంవత్సరాలకు సంబంధించిన డిఏ బకాయిల చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ వివిధ సాంకేతిక కారణాలతో జిల్లా వ్యాప్తంగా చాలా మండలాలలో సిపిఎస్ ఉద్యోగులకు కరువు భత్యం బకాయిలు ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. 2022 ఏప్రిల్ నెలలో ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో హడావుడిగా బిల్లులు సబ్మిట్ చెయమనడంతో చాలామంది డి డి వో లు సకాలంలో బిల్లులు సబ్మిట్ చేయలేకపోయారని తెలిపారు. కొంతమంది డి డి వో లు బిల్లులు సబ్మిట్ చేసినప్పటికీ వివిధ రకాల కారణాలతో ట్రెజరీ అధికారులు బిల్లులను రిజెక్ట్ చేయడం, రిజెక్ట్ చేయబడ్డ బిల్లులను రీ సబ్మిట్ చేసే అవకాశం డిడిఓ లకు కల్పించకపోవడం జరిగిందన్నారు. సి ఎఫ్ ఎం ఎస్ సైట్లో సాంకేతిక కారణాల వలన ఆరు విడుదల బిల్లులు పెట్టినప్పటికీ కొంతమంది ఉద్యోగులకు ఒకటి రెండు విడతల బకాయిలు మాత్రమే జమ కావడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా ఉద్యోగులకు అందాల్సిన బకాయిలు అందకపోవడం అన్యాయమన్నారు. ప్రతి ఉద్యోగి వేల రూపాయల బకాయిలు నష్టపోవడం జరుగుతున్నదని తెలిపారు. తక్షణం సి ఎఫ్ ఎం ఎస్ సైట్ లో పెండింగ్ లేదా రిజెక్ట్ చేయబడిన డిఏ బిల్లులను తిరిగి అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పిస్తూ రీ సబ్మిట్ చేయడానికి డిడిఓ లకు అవకాశం ఇచ్చి ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగికి అన్ని విడతల బకాయిలు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్ నాగభూషణ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్, ఎస్టియు నాయకులు రామాంజనేయులు, మృత్యుంజయ, రమేష్, వన్నూరప్ప, రామచంద్ర ,ఓబయ్య ,సూర్య ప్రకాష్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

గోరంట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని వానవోలు గ్రామానికి చెందిన మహేష్ (39) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ బోయ శేఖర్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు వానవోలు చెందిన మహేష్ గ్రామంలోని హట్సన్ పాల డెయిరీలో పాల కేన్లు శుభ్రం చేసే కూలీ పనులు చేస్తూ ఆరు నెలల క్రితం వదిలేశారు. పనుల చేస్తున్న సమయంలో మహేష్ కు డెయిరీ నుంచి రూ.8వేలు పిఎఫ్ రావాల్సి ఉంది. దీనిపై పలుమార్లు అడిగినా డెయిరీ యాజమాన్యం స్పందించ లేదు. దీంతో మహేష్ శుక్రవారం మధ్యాహ్నం డైరికి వెళ్లి అక్కడే ఉన్న ఆరు అల్యూమినీయం పాల క్యాన్లను తన ద్విచక్ర వాహనానికి కట్టుకుని డబ్బులు ఇచ్చే వరకు పాల కేన్లు తీసుకెళుతానని బయలుదేరాడు. ఇంతలోనే డెయిరీమేనేజర్ జోక్యం చేసుకుని పి.ఎఫ్ బకాయి సోమవారం ఇప్పిస్తామని చెప్పారు. అందుకు అంగీకరించని మహేష్ కేన్లతో ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. దీంతో డైరిలో పని చేస్తున్న సెక్యూరిటి గార్డ్ గంగాధర్ పోలీసుల 100కు ఫోన్ చేసి పాల క్యాన్లను తీసుకెళుతున్న విషయం చెప్పాడు. దీనిపై సమాచారం అందుకున్న గోరంట్ల పోలీసులు అక్కడికి చేరుకుని క్యాన్లను తీసుకెళుతున్న మహేష్ కు నచ్చజెప్పారు. దీంతో పాల క్యాన్లను మార్గ మధ్యంలోనే వదిలేసిన మహేష్ ద్విచక్ర వాహనంలో గోరంట్ల స్టేషన్ వద్దకు చేరుకున్నాడు. ఎదురుగా ఉన్న మందుల దుకాణంలో కోళ్ల పేల్లు నివారణకు కోసం వేసే మందును కొనుగోలు చేసి స్టేషన్ ఎదుట తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇది చూసిన పోలీసు సిబ్బంది వెంటనే గోరంట్ల ప్రభుత్వ సి. హెచ్.సి కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ వెల్లడించారు. 100కు ఫోన్ చేయడంతో సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీస్ కానిస్టేబుల్ మహేష్ వ్యవహార శైలిపై వీడియో రికార్డు చేసిన అనంతరం పాల క్యాన్లను స్టేషన్ కు తరలించారు, దీనిపై మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు పాల డైరీ ద్వారా 1800 వందలు మాత్రమే రావాల్సి ఉండగా దాదాపు నాలుగు నెలలుగా ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించినట్లు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు.

## 19న వేమన పద్యపోటీ విజేతలకు బహుమతులు ప్రదానం..




అనంతపురం విద్య మేజర్ న్యూస్: వేమన ఫౌండేషన్, అనంతపురము వారి ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలోని 125 పాఠశాలలు, విద్యాసంస్థలను ఎంపికచేసుకొని విద్యార్థులకు వేమన పద్యపోటీలను నిర్వహణ చేస్తోంది. ఆయా పాఠశాలలకు 3 మెమొంటోలు, 5 వేమన పుస్తకాలు, 10 ప్రశంసాపత్రాలు,వేమన చిత్రపటం అందచేయడమైంది. జనవరి 19 న వేమన జయంతి సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ఆ పాఠశాలలో అందచేస్తారని, వేమన ఫౌండేషన్ కార్యదర్శి అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి తెలిపారు. వేమన ఫౌండేషన్ వేమన పుస్తక ప్రచురణలు, సదస్సులు, పద్యగానాలు తదితర కార్యక్రమాలు కొనసాగిస్తుందని వేమన ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత వైస్ ఛాన్సలర్ ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు.

### కరువు భత్యం బకాయిల చెల్లింపులోని
# లోపాలను సరి చేయండి.. ఏపీటీఎఫ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్: కరవు భత్యం బకాయిల చెల్లింపులో ఎదురవుతున్న ఇబ్బందులను సాంకేతిక సమస్యలను పరిష్కరించి ప్రతి ఉద్యోగి ఉపాధ్యాయుడు కరువు భత్యం బకాయిలు అందుకునేలా చర్యలు చేపట్టాలని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు కే. నరేష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు ముఖ్య నాయకులు కలిసి జిల్లా ఉప ఖజానా శాఖ అధికారి సిహెచ్ రాణి కి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. డి ఏ బకాయిల చెల్లింపులో వివిధ సాంకేతిక కారణాలతో జిల్లా వ్యాప్తంగా చాలా మండలాలలో సిపిఎస్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కరువు భత్యం బకాయిలు ఖాతాల్లో జమ కాలేదని, డి డి వో లు బిల్లును సబ్మిట్ చేసినప్పటికీ వివిధ కారణాలతో ట్రెజరీ అధికారులు బిల్లులను రిజెక్ట్ చేయడం మరియు రిజెక్ట్ చేయబడిన బిల్లులను రీ సబ్మిట్ చేసే అవకాశం కల్పించకపోవడం జరిగిందని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సి ఎఫ్ ఎం ఎస్ సైట్ లో పెండింగ్లో ఉన్న లేదా రిజెక్ట్ చేయబడిన బిల్లులను తిరిగి రీ సబ్మిట్ చేయడానికి డిడిఓ లకు అవకాశం కల్పించి ప్రతి ఒక్కరికి అన్ని విడుదల బకాయిలు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామకృష్ణ సూర్యనారాయణ రంగనాయకులు రాష్ట్ర కౌన్సిలర్లు పుల్లయ్య జె వెంకటేషులు శివారెడ్డి మదన్మోహన్ ఓబులేసు, సూరి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు గురురాజు నాగేంద్ర ప్రసాద్, తిప్పేస్వామి, ఎస్ ఓబన్న, నాగరాజు ఎల్లప్ప గోవర్ధన్ ఆంజనేయులు పర్వతయ్య వన్నూరప్ప మోహన్ రెడ్డి పవన్ కుమార్ శ్రీపతి రావు,రాజేంద్ర, నాగభూషణ, కలిముల్లా, నరసింహామూర్తి, వాసు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## "మరికొన్ని సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లు.."


గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగురాష్ట్రాల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకులరద్దీని దృష్టిలోఉంచుకొని రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేకరైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 08517 ఎక్స్ ప్రెస్ ఈనెల 18న, ఆదివారం మధ్యాహ్నం 03:50 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 07:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08518 ఎక్స్ ప్రెస్ ఈనెల 19న, సోమవారం ఉదయం 09:00 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు అర్ధరాత్రి 12:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లుదువ్వాడ,అనకాపల్లి, యలమంచిలి,అన్నవరం, సామర్లకోట,రాజమండ్రి, నిడదవోలు,రాయనపాడు, ఖమ్మం,వరంగల్లు, కాజీపేట,స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే వికారాబాద్ నుండి తిరుపతి వెళ్ళే నంబర్ 07487 ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 19న సోమవారం వికారాబాద్ నుండి సాయంత్రం 04:15 గంటలకు బయలుదేరి మంగళవారం ఉదయం 08: 30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యం లో ఈరైలు శంకరపల్లి,లింగంపల్లి,బేగంపేట్, సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు,తెనాలి, చీరాల,ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తోంది.

## ఉత్తమ ప్రేరణ శిక్షకుడిగా బూసా జయకృష్ణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ ఎస్టియు జిల్లా కార్యదర్శి లేపాక్షి మండలంలోని మానెం పల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి. జయకృష్ణ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ చేత ఉత్తమ ప్రేరణ శిక్షకుడిగా, వ్యక్తిత్వ వికాస లో అత్యున్నత ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గంప నాగేశ్వర రావు, తెలుగు సినీపరిశ్రమ నటులు, ఉత్తమ ప్రేరణ శిక్షకుడైన కె.వి ప్రదీప్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ టి యు ఏపీ రాష్ట్ర , జిల్లా నాయకులు, ఉపాధ్యా యులు భూసా జయకృష్ణ అభినందించారు. అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వేపచెట్టుకు కారుతున్న పాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామ లో వేపచెట్టుకు పాలు కారుతుండటంతో గ్రామస్తులు గమనించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నాగరాజు గ్రామస్తులతో కలిసి వేపచెట్టును పరిశీలించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కనుమ పర్వదినాన ఇలాంటి సంఘటన జరగడంతో గ్రామస్తులు ఆధ్యాత్మిక భావనలో భక్తి భజనలు నిర్వహించారు.

## "మరికొన్ని సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లు.."

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగురాష్ట్రాల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకులరద్దీని దృష్టిలోఉంచుకొని రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేకరైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 08517 ఎక్స్ ప్రెస్ ఈనెల 18న, ఆదివారం మధ్యాహ్నం 03:50 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 07:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08518 ఎక్స్ ప్రెస్ ఈనెల 19న, సోమవారం ఉదయం 09:00 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు అర్ధరాత్రి 12:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లుదువ్వాడ,అనకాపల్లి, యలమంచిలి,అన్నవరం, సామర్లకోట,రాజమండ్రి, నిడదవోలు,రాయనపాడు, ఖమ్మం,వరంగల్లు, కాజీపేట,స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే వికారాబాద్ నుండి తిరుపతి వెళ్ళే నంబర్ 07487 ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 19న సోమవారం వికారాబాద్ నుండి సాయంత్రం 04:15 గంటలకు బయలుదేరి మంగళవారం ఉదయం 08: 30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యం లో ఈరైలు శంకరపల్లి,లింగంపల్లి,బేగంపేట్, సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు,తెనాలి, చీరాల,ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తోంది.